నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 31 అక్టోబర్ 2024 | www.navatelangana.com

లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

లింగ బలిజలను ఓబీసీలో చేర్చాలని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్ల సంగమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో లింగాయతులు దాదాపుగా 40 లక్షలు జనాభా ఉన్నందున లింగాయత్ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలన్నారు. లింగ బలిజలను ఓబీసీలో చేర్చి ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, ధనంజయ, రవీందర్, సన్ శెట్టి విశ్వేశ్వర్, అశోక్, శివ కుమార్, గౌలిశ్వర్, శేఖర్, అమర్నాథ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలో డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ అథారిటీ స్విమ్మింగ్ పూల్‌లో అండర్ 14, 17 బాల బాలికలకు స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. డివైఎస్ఓ ఖాసిమ్ బేగ్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు.స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రెటరీ అమూల్యమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడిని అదిగమొంచడానికి క్రీడలు అత్యంత అవసరమన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి మొదటి స్థానంలో నిలిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్,అలియా ఫాతిమా, రితిక సాహితీ, అబ్దుల్ నజీర్,వివిధ విభాగాలలో రెండో స్థానంలో నిలిచిన నిషిత బాబ్జీ, మహమ్మద్ హుజేర్,వినీత్, విన్సెంట్‌లు.. వచ్చేనెల 2న హైదరాబాదులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని పిడి స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్,రమేష్,అభినవ్,చేవాన్ పవన్ కుమార్, కృష్ణ తోపాటు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

బీసీల గోస....
ఆలకించిన కమిషన్



- కమిషన్ ముందు 95 ఫిర్యాదులు
- కుల సమస్యలు, రిజర్వేషన్లు, ఉద్యోగ, ఉపాధి...
- సామాజిక వివక్షతపై కమిషన్‌కు ఫిర్యాదులు
- ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పాల్గొన్న బీసీ కులాల ప్రతినిధులు
- ఇంటింటి సర్వేలో సమగ్ర వివరాలు నమోదు చేయాలని కమిషన్ సూచన
- బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే సర్వేకు సహకరించాలి : చైర్మెన్
- నవంబర్ 6 నుంచి ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు : కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాసా పద్ధతిని ఖరారు చేసేందుకు నిర్వహించిన 'బహిరంగ విచారణ'లో బీసీ గోడును కమిషన్ ఆలకించింది. బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి బహిరంగ విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ కుల జన గణన కోసం రాష్ట్రంలో చేపట్టిన ఇంటింటా సమగ్ర సర్వే కార్యక్రమం సందర్భంగా బీసీ కమిషన్ పాత జిల్లా కేంద్రాల్లో బీసీ కులాల ప్రతినిధుల అభిప్రాయ సేకరణ నిర్వహిస్తుంది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉదయం 10.45 గంటల నుంచి సాయంత్రం 4.45 వరకు ఆరు గంటల పాటు ఏకదాటిగా కమిషన్ బీసీ ప్రతినిధుల నుంచి ఫిర్యాదులు స్వీకరించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. కుల సమస్యలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు, రిజర్వేషన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, సామాజికంగా కొనసాగుతున్న కుల వివక్ష వంటి సమస్యలను కమిషన్ ముందు ఏకరువు పెట్టారు. 95 ఫిర్యాదల్ని కమిషన్ స్వీకరించింది. బీసీ కులాలతో పాటు ఎంబీసీలు సైతం పెద్ద ఎత్తున తమ సమస్యల్ని కమిషన్ దృష్టికి తెచ్చారు. బీసీ కుల గణన కోసం ప్రభుత్వం నిర్వహించనున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో సమగ్ర వివరాల సేకరణ కోసం రూపొందించిన ప్రొఫార్మలో పలు సవరణలు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 50 శాతం పెంచాలని కోరుతూనే ఇప్పటికే బీసీలో ఎబీసీడీ విభజన ఉన్నందున అందులోనూ కులాల వారిగా కూడా రిజర్వేషన్లను ఖరారు చేయాలని కొత్త ప్రతిపాదన చేశారు. ఎంబీసీలో చేర్చిన కులాల్లోనూ అందరికీ అవకాశాలు దక్కట్లేదు. అందుకే ఆ కులాలకు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండేలా చూడాలని కమిషన్‌ను కోరారు. పిచ్చకుంట, దొమ్మర కులాల ప్రతినిధులు మాట్లాడుతూ తమది పలాన కులమని చెప్పుకోవడం కూడా అవమానకరంగా వివక్ష పూరితంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పిచ్చకుంట పేరును వంశరాజులుగా దొమ్మర పేరును గడవంశీయంగా మార్చుకున్నందున వాటిని గుర్తించాలని కోరారు. అదే విధంగా వివక్ష పూరితంగా ఉన్న ఆ రెండు కులాల పేర్లను ఎవరూ ఉచ్చరించకుండా నిషేదించాలని సూచించారు. వీరముష్టి కులాన్ని వీర భలిజగా గుర్తించాలని కోరారు. ఎంబీసీలో చేర్చినా విద్య, ఉద్యోగ, ఉపాధి అకాశాల్లేమి దక్కట్లేదన్నారు. ఎంబీసీలలో తమకు 5 శాతం రిజర్వేషన్లు ఉండేలా చూడాలన్నారు. ఐదు వృత్తులు చేస్తున్న కమ్మరి, కంసలి, అంసలి, వడ్రంగి వంటి కులాల్ని విశ్వకర్మలుగా గుర్తించి రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. సిద్దుల, బలిజ, ముదిరాజ్, కుమ్మరి, సగర, ఉప్పర, రజక, నాయిబ్రహ్మణ, మేదరి, గౌడ, మున్నూరుకాపు, దూదేకుల, బీసీ ముస్లీంలు, పద్మశాలి, యాదవ, బెస్త, గానుగగాండ్ల ఇలా అనేక బీసీ కులాలకు చెందిన ప్రతినిధులు కమిషన్‌కు తమ సమస్యల్ని విన్నవించారు. ప్రతి ఫిర్యాదును అఫిటవిట్ రూపంలో కమిషన్ సభ్యులకు సమర్పించారు. వాటిని పరిశీలించిన సభ్యులు అందులో పేర్కొన్న అంశాలను కంప్యూటరీకరించారు. దళితుల మాదిరే బీసీ కులాల్లో కొన్నింటి పట్ల కుల వివక్ష, సామాజిక అణచివేత జరుగుతున్నందున ఎస్సీల మాదిరే బీసీలకు కూడా అట్రాసిటీ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. దళితులు పారిశ్రామికంగా ఎదగేందుకు దోహద పడుతున్న డిక్కీ మాదిరే బీసీ పారిశ్రామిక వేత్తల కోసం అలాంటి సంస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలని సూచించారు. స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లోనూ బీసీ కులాలకు ప్రాతినిధ్యం ఉండేలా కమిషన్ చూడాలన్నారు. ఫిర్యాదులను స్వీకరించిన కమిషన్ రాజకీయ, ఆర్థిక, సామాజిక వెనుకబాటుకు గురైన కులాలకు సముచిత స్థానం దక్కేలా కమిషన్ నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

కలెక్టర్ల పట్ల కమిషన్ ఆగ్రహం

బీసీ కమిషన్ నిర్వమించిన బహిరంగ విచారణ కార్యక్రమానికి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి ఇద్దరు కూడా హాజరుకాలేదు. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల కలెక్టర్లు తప్పకుండా హాజరుకావాలని కమిషన్ ముందే సూచించినా పట్టించుకోకపోవడంతో కమిషన్ తీవ్రంగా పరిగనించింది. ఆ ఇద్దరు కలెక్టర్లు రాకపోవడం సరైంది కాదని ఆపేక్షించింది. వివరణ ఇవ్వాలని లేఖ రాస్తామని హెచ్చరించింది. సీఎం దృష్టికి తీసుకపోవడంతో పాటు కమిషన్ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాస్తామని చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. అదే విధంగా సమావేశం ప్రారంభ సమయంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కమిషన్ చైర్మన్, సభ్యుల్ని రిసీవ్ చేసుకునేందుకు రాలేదు. దీంతో చైర్మన్ నిరంజన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీసీ కమిషన్ అంటే లెక్కలేదా..? తమాసా చేస్తున్నా..? అంటూ మండిపడ్డారు. కమిషన్‌కు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్ఓ పద్మజారాణి, ఆర్డీఓ రవిందర్‌రెడ్డి స్వాగతం పలికారు. అయితే కమిషన్ చైర్మన్, సభ్యులు కలెక్టర్ చాంబర్‌కు వస్తారనుకుని అక్కడే ఉండిపోవడం వల్ల కాస్త గ్యాప్ వచ్చినట్లు తెలుస్తోంది.

సర్వేకు సహకరించాలి: చైర్మన్, సభ్యులు

బీసీల కుల గణన కోసం ప్రభుత్వం నిర్వహించే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు బీసీ సంఘాలు సహకరించాలని చైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మి కోరారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత వారు మీడియాతో మట్లాడారు. ప్రతి ఫిర్యాదును సానుకూలంగా స్వీకరిస్తున్నామని, అయితే నిర్దిష్టమైన సమాచారం రావాలంటే సర్వేలే అన్ని కులాల వారి వివరాల్ని నమోదు చేయాలన్నారు. బీసీ కుల గణన ఏళ్ల నాటి డిమాండ్‌గా ఉండేదని, రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు పొందాలంటే బీసీలు సర్వేలో భాగస్వామ్యం కావాలన్నారు.

ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు: క్రాంతి వల్లూరు, కలెక్టర్ సంగారెడ్డి

ఇంటింటి సర్వే నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లా వ్యాప్తంగా బీసీ కుల గణన కోసం ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే ఎమ్యూనరేటర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి ఒక్క బీసీ కుటుంబ వివరాల్ని సేకరించేలా కార్యచరణ సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఎం.నగేశ్, మహ్మద్ హమీద్, బీసీ సంక్షేమ అధికారులు జగదీశ్, నాగరాజు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సంగారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కలక్టరేట్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, దళిత ఇండియన్ ఛాంబర్ కామర్స్ ఇండస్ట్రీ తరహాలోనే బీసీ ఇండస్ట్రీని ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామిక పాలసీలో, ఐటీ సెక్టార్‌లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలపై విధించిన క్రిమిలేయర్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్య, విద్యార్థి నాయకుడు అఖిల్, శ్రీను, శ్రీకాంత్, పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో దీపావళివెలుగులు నింపాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు దీపావళి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉన్నదని పేర్కొన్నారు. ఈ దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో చేసుకోవాలని. చిన్నపిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

ఘనంగా ఉజ్వల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీకి చెందిన నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గురు స్వామి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నో మెడికల్ క్యాంపుల, ఎందరో నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు, ఎంతోమంది మెడికల్, ఇంజనీరింగ్, నిరుపేద విద్యార్థులకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ జహీరాబాద్ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న నాయకులు ఉజ్వల్ రెడ్డి మరెన్నో జన్మదినాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు రాజశేఖర్, గోల్ల భాస్కర్,రవి మోహన్, జగన్నాథ్ రెడ్డి, కొండల్ రెడ్డి, చందూ సాబ్నే , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

దీపావళి పండుగ సందర్భంగా దీపాలు వెలిగించే సమయంలో టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని 108 ఎమర్జెన్సీ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం సందర్భముగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ ప్రజలకు 108(ఈఎంఎస్) (ఈఎంఆర్ఐ) గ్రీన్ హెల్త్ సర్వీసెస్ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి భారతదేశంలో గొప్ప పండుగ అని.. ఈ పర్వదినం సందర్భంగా ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకొని టపాసులు కాల్చాలన్నారు. అనుకోకుండా ప్రమాదం జరిగితే వెంటనే 108కు సమాచారం అందించాలన్నారు. అత్యవసర చికిత్సలో నైపుణ్యం కలిగిన బృందం ప్రతి మండలంలో 24 గంటలు ప్రజలకు 108 అంబులెన్స్ వాహనాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

ఆర్ఎల్ఆర్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థల్లో ప్రిన్సిపల్ కవితారెడ్డి సమక్షంలో దీపావళి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి సంతోషంగా గడిపారు. పాఠశాల గదులను అలంకరించి బాణాసంచాలు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కవితా రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారులకు పండుగల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు తమ విద్యాసంస్థల్లో అన్ని పండగలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహమ్మద్ అజీజ్, స్వరూప, రాణి, ప్రభాకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

రత్నపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ



నవతెలంగాణ-హత్నూర

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31ని పురస్కరించుకొని మండల పరిధిలోని తుర్కలఖానపూర్ గ్రామ శివారులోని రత్తపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నపురి యూనివర్సిటీ విద్యాసంస్థల డైరెక్టర్ డాట్ల మాట్లాడుతూ.. ప్రతీయేడు లాగే ఈసారి కూడా కళాశాల నుండి 500 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది కళాశాల నుంచి మల్కాపూర్ చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఘనంగా నిర్వహించారన్నారు. ఐక్యమత్యమే మహాబలమని.. నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నపురి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కల్నల్ విఆర్ఆర్ డాట్ల, ఏవో రఘు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా జరపాలి



నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ తిరుమలరావు అన్నారు. మండలాభివృద్ధి అధికారి సుధాకర్ అధ్యక్షతన బుధవారంనిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుటుంబ సర్వేలపై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి సమావేశం కార్యాలయంలో ఎనిమరేటర్స్, సూపర్వైజర్లు వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కుటుంబ వివరాల షెడ్యూల్ క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రొఫార్మాలో ఒకటి నుంచి 56 అంశాలను పూర్తి వివరాలతో సంక్లిష్టంగా నమోదు చేసే విధంగా చూసి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యాసిన్ ఖాన్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, మండల గణాంక అధికారి రాజేష్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి సృజన్, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

250 పడకల ఆసుపత్రిగా హుస్నాబాద్

- రూ.82.00 కోట్ల విడుదల చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుక
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్‌లోని 100 పడుకల ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుక అందించిందన్నారు. దానికి గాను రూ 82.00 కోట్లను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర హెల్త్, మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులు విడుదల చేస్తూ పరిపాలన అను మతులు జారి అయినట్లు పేర్కొ న్నారు.దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. హుస్నాబాద్ కు 250 పడకల ఆసుపత్రి రావడంపట్ల నియోజ కవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా వైద్య మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్

జిల్లా కలెక్టరేట్ కార్యాల యం నుంచి ప్రభుత్వం మంజూరు చేసిన జీవో కాపీని జిల్లా వైద్య మెడికల్ డిపార్ట్మెంట్ నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపా ర్ట్మెంట్ నిధులు విడుదల చేస్తూ పరిపాలన అను మతులు జారీ చేసినారు. హుస్నాబాద్ కి 250 పడకల ఆసుపత్రి రా వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ జిల్లా ప్ర జలు జిల్లా వైద్య అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బంగారు నగలు పొరపాటున చెత్తలోకి..

- రోజులాగా చెత్త సేకరించి.. డంపింగ్ యార్డులో పడేసిన కార్మికులు
- బాధిత కుటుంబం విజ్ఞప్తితో.. రోజంతా డంపుయార్డ్‌లో వెతికి తిరిగి అప్పగింత
- కార్మికులను సన్మానించిన కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట గురునగర్ కాలనీకి చెందిన ఓ కుటుంబం దీపావళి పండుగ సందర్భంగా ఇల్లు శుభ్రం చేస్తూ పొరపాటున చెత్తతో పాటు బంగారు నగలను చెత్తబుట్టలో పారవేశారు. మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ రోజు మాదిరిగా చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డ్‌లో వేశారు. అయితే బాధిత కుటుంబం ఈ విషయాన్ని శానిటేషన్ వర్కర్‌కు చెప్పడంతో.. వారు ఒక రోజు మొత్తం మిగతా కార్మికుల సాయంతో డంపింగ్ యార్డ్‌లో వెతికి తిరిగి ఆ కుటుంబ సభ్యులకు నిజాయితీతో బంగారు నగలను అప్పగించారు. దాంతో శానిటేషన్ కార్మికులైన రాము, భాగ్యమ్మ నిజాయి తీలను పొగుడుతూ వారికి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ అధికారి అశోక్ మరియు జవాన్లు విట్టల్, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

300 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత

- పత్తిపంటలోనూ గంజాయి మొక్కల గుర్తింపు



నవతెలంగాణ-పట్‌పల్లి

మండలంలోని బుడ్డాయిపల్లి గ్రామంలో తెలుగు గోపాల్ అనే వ్యక్తి వద్ద 300 గ్రాముల ఎండు గంజాయిని ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. అంతేకాకుండా గ్రామ శివారులోని ఓ పత్తి పంటలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు జోగిపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు విజయ్ కుమార్, సందీప్, పోలీస్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. అయితే పత్తి పంటలో గంజాయి మొక్కలు లభించినప్పటికీ.. అది ఏ రైతు చేను అనేది నిర్ధారణ కాలేదు. పరిసర ప్రాంత రైతులను అడిగి తెలుసుకున్నప్పటికీ పత్తి చేను ఎవరిదనేది ఎవ్వరూ చెప్పలేదు. దాంతో గంజాయి పచ్చి మొక్కలను స్వాధీనం చేసుకున్నన్నట్టు ఎక్సైజ్ సీఐ తెలిపారు. సంబంధిత వ్యవసాయ రెవెన్యూ అధికారులను సంప్రదించి.. రికార్డులను పరిశీలించి రైతులెవరనేది గుర్తించి కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రస్తుతానికి ఎండు గంజాయి తో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది సాయిలు, ముఖిమ్, విక్రమ్‌లు పాల్గొన్నారు.

పీఎఫ్, ఈఎస్ఐ పెండింగ్ డబ్బులను వెంటనే జమ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే అనేక సార్లు పీఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించామన్నారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా, డబ్బులను జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ నవంబర్ ఒకటో తేదీ నుంచి ఆందోళనలు చేపడతామన్నారు. 13వ తేదీ తర్వాత సమ్మెలోకి వెళ్తామన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో రూ.12 కోట్లతో ఇండోర్ సబ్‌స్టేషన్

- రామేశ్వరం బండ, పోచారం పరిధిలో మరో రెండు సబ్ స్టేషన్లు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం, పటాన్‌చెరు మండల పరిధిలోని రామేశ్వరం బండ, పోచారం పరిధిలో నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కోతలు లేని నిరంతరాయ విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో రూ.12 కోట్ల అంచనా వ్యయంతో 33/11 కేవి సబ్ స్టేషన్, పోచారం, రామేశ్వరం బండ పరిధిలో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రెండు 33/11 కేవి సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అతి త్వరలో స్థలాలను కేటాయించి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఏడి దుర్గాప్రసాద్, తహసిల్దార్ రంగారావు, రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, పాల్గొన్నారు.

టిఐడీసీలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం



నవతెలంగాణ-సంగారెడ్డి

కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని టీఐడీసీ పరిశ్రమలో వేతన ఒప్పందం సంతకాలు కార్మికశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు, పరిశ్రమ యజమాన్యం తరపున గురవా రెడ్డి, వేణుమాధవ్, నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు మల్లేశం, కే రాజయ్యలతోపాటు యూనియన్ నాయకులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం చేయడం సీఐటీయూకే దక్కుతుందన్నారు. అనేక పరిశ్రమల్లో మెరుగైన వేతన ఒప్పందాలు సాధించిన చరిత్ర సీఐటీయూకే ఉందన్నారు. ఈ పరిశ్రమలో వేతన ఒప్పందం పాటు ఇతర సౌకర్యాలతో పాటు వీడియో, రిటైర్మెంట్ బెనిఫిట్, మెడికల్, ఇన్సూరెన్స్, పిక్నిక్, నైట్ షిఫ్ట్, లోకల్ తదితరా ఆలవెన్సులు సాధించడం జరిగిందన్నారు. అలాగే ఇన్సెంటివ్ కూడా సాధించడం జరిగిందన్నారు. అనేక అంశాలు సాధించామన్నారు. వేతన ఒప్పందానికి సహకరించిన యజమాన్యానికి, కార్మికులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, సత్తయ్య సుధాకర్, వాసు, శేఖర్, వెంకటేశ్వలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

- సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి.
- కౌలు రైతులను ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి.. పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట మండలంలోని మెలిగిరిపేట గ్రామంలో పత్తి పంటను పార్టీ నాయకులతో కలిసి బుధవరం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 3.70 లక్షల ఎకరాల్లో ప్రదాన పంటగా పత్తి ఉన్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి క్వింటాల్‌కు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ యేడు వర్షాలతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పెట్టుబడులు కూడా వస్తాయో లేదో అనే ఆందోళనలో ఉన్నారన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభం చేయకపోవడం వల్ల ప్రభుత్వం దళారీలను ప్రోత్సహించినట్టుగా ఉందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా ప్రభుత్వం క్వింటాకు రూ.7521 ధర కల్పిస్తున్నారని, అలా కాకుండా కనీసం క్వింటాకు రూ.10వేలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కాటన్ కంపెనీల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తలేదని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు. సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పత్తి సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా రాక కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదాశివపేట, మునిపల్లి మండలంలో పత్తి కౌలు రైతులు పెద్దఎత్తున ఉన్నారని, ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బి.యాదవరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, నాయకులు, అశోక్,బాల రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బాలాజినగర్ కాలనీలో కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. సుమారు రూ.50 లక్షల మున్సిపాల్టీ నిధులతో ఈ రోడ్డు వేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, ప్రశాంత్, కాంట్రాక్టర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

భారతినగర్‌లో నూతన సబ్ స్టేషన్

నవతెలంగాణ-రామచంద్రాపురం



భారతినగర్ డివిజన్ పరిధిలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నట్టు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి బుధవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.6 కోట్ల అంచనా వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు నగేష్, పరమేష్, ఐలేష్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, ఏడీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంజీవరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణా నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



టపాసుల దుకాణా నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతుల ఉంటేనే అమ్మకాలు జరపాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా ఇసుక, నీటి బకెట్లతో పాటు అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉండాలన్నారు. అక్రమంగా మందుగుండు నిల్వచేస్తే కఠినచర్యలు తప్పవన్నారు. బాణసంచా నిల్వ చేసే ప్రదేశాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. పిల్లలను ఒంటరిగా టపాకాయలు పేల్చకుండా చూడాలన్నారు. పొగ ఎక్కువగా వచ్చే వాటిని వాడొద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, కరెంట్ తీగలు వద్ద టపాసులు పేల్చొద్దన్నారు. నైలాన్ దుస్తులు ధరించొద్దని.. కాటన్ బట్టలు మాత్రమే ధరించాలన్నారు. డ్రైనేజీల వద్ద టపాసులు పేల్చొద్దన్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా ఫైర్ ఇంజిన్- 101 , అంబులెన్స్- 108 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

పిడుగుపాటుతో 17 గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండలం డాకూరు శివారులో బుధవారం సాయంత్రం పడిన పిడుగుపాటుకు 17 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన పెద్ద గొల్ల వెంకటి, మొగులయ్యకు చెందిన గొర్రెలను ఎప్పటిలాగే గ్రామ శివారులో మేతకు తీసుకువెళ్లారు. సాయంత్రం వేళలో పెద్ద శబ్దాలతో ఉరుములు, మెరుపులు వచ్చి.. ఒక్కసారిగా పిడుగు పడడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దాంతో పండగ పూట వెంకటి, మొగులయ్యల ఇండ్లల్లో విషాదం అలుముకుంది. వేల రూపాయల విలువ చేసే గొర్రెలు మృతి చెందడంతో భాదితులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు కోరారు.

వలిమా విందుకు హాజరైన సెట్విన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని పటేల్ కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి జరిగిన శేకాపూర్ గ్రామానికి చెందిన ఇమామ్ పటేల్ కుమారుడి వలిమా విందుకు సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి హాజరై వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి నాయకులు నాగిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, భీమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్ ఎస్సైని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



హద్నూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా రెండ్రోజుల క్రితమే చల్లా రాజశేఖర్‌ని చీకుర్తి, చాల్కి, గుంజేటి, రత్నాపూర్ గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించి.. శాలువా పూలమాలతో సత్క రించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. మండల ప్రజలు, నాయకులు శాంతిభద్రతలకు తమవంతు కృషి చేయాలన్నారు. ఎస్సైని సన్మానించిన వారిలోగుంజేటి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు రవికుమార్, సంగమేష్, రామతీర్థం సందీప్, జనార్దన్‌రెడ్డి,మిర్జాపూర్(బి) సమియోద్దీన్ తదితరులున్నారు.

6వ వార్డులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బాలాజినగర్ కాలనీలో కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. సుమారు రూ.50 లక్షల మున్సిపాల్టీ నిధులతో ఈ రోడ్డు వేయను న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, ప్రశాంత్, కాంట్రాక్టర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-సదాశివపేట



దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తప్పనసరిగా జాగ్రత్తలు తీససుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.మురళీకృష్ణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిల్క్, నైలాన్, పాలిస్టర్ దుస్తులు కాకుండా అందరూ కాటన్ దుస్తులను తప్పనిసరిగా ధరించాలన్నారు. కాకర్స్ కాల్చేటప్పుడు నీళ్ల, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కాళ్లకు చెప్పులు ధరించాలని.. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫెయిలైన బాణాసంచెను మరలా వెలిగించొద్దన్నారు. కంటికి జాగ్రతలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను క్రాకర్స్ దూ రం గా ఉంచాలని, కాకర్స్‌ను వెలిగించడానికి లైటర్‌కాకుండా అగ్గిపెట్టెను ఉప యోగించాలన్నారు. ఇలాంటి చిన్న చిన్న సూచనలు పాటించి ఆనందంగా పండగ జరపాలన్నారు.

గంగోజిపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని గంగోజిపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయివేటు వ్యక్తులకు వడ్లు అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పత్తి రాములు, మండల మైనార్టీ సెల్ నాయకులు ఎండి జావిద్, గంగోజిపేట గ్రామాధ్యక్షులు బాల గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో గడ్డి, దోమల మందు పిచికారి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో బుధవారం గడ్డి, దోమల మందు పిచికారి చేయించినట్టు కౌన్సిలర్ కొరబోయిన నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో పిచ్చి మొక్కలు పెరగడంతో తొలగిస్తున్నట్టు చెప్పారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



గుట్టుచప్పుడు కాకుండా సర్వేలా?

నవతెలంగాణ-జిన్నారం

గ్రామంలో భూములకు సంబంధించిన సర్వేలు నిర్వహించినప్పుడు గ్రామపంచాయతీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా సర్వేలు నిర్వహిస్తే ఎలా అంటూ జిన్నారం మండలం జంగంపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై బుధవారం ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఆలయాల కోసం రాయనిచెరు రహదారి కోసం ఇతరత్రాలకు సంబంధించి గ్రామపెద్దల సమిష్టి నిర్ణయంతో గతంలో అసైన్డ్ భూములను కొంత కేటాయించడం జరిగిందన్నారు. అయితే 375 సర్వే నెంబర్‌కు సంబంధించిన సర్వే నిర్వహించాలని ఆ విషయమై గ్రామపంచాయతీకి సమాచారం లేకుండా చేపట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. వివిధ అవసరాల కోసం కేటాయి స్థలంలో ఒక ఎకరం వరకు కబ్జాకు గురయిందన్నారు. సర్వేలు నిర్వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం



నవతెలంగాణ-సదాశివపేట

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం అని మండల విద్యాధికారి అన్నారు. సదాశివపేట పట్టణంలో గల మోనా ప్లే ప్రైవేట్ పాఠశాలలో నూతనంగా కంప్యూటర్ ల్యాబ్ మరియు టీచ్ మింట్-ఎక్స్ ఎఐ ప్యానల్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో గల అన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పాఠశాలను నిర్వహించాలన్నారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వర్తించాలి

- అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

నవతెలంగాణ-జోగిపేట



ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ సూచించారు. బుధవారం సామజిక,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పైన శిక్షణ కార్యక్రమం ఎంపిక చేసిన ఏనుమారేటర్స్, సూపర్వైజర్ లకు నిరహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ఏవిధంగా చేయాలి, తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి ఆయన వివరించారు.మండలంలోని వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ తెగల, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికి అవసరమైన సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరిచే ప్రణాళికలు తయారు చేయడం గురించి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. సర్వేను నిర్వహించి తమకు కేటాయించిన అన్ని కుటుంబాల డేటాను ఎన్ని మరేటర్లు, ఎన్యుమరేషన్ బ్లాకలోని అన్ని కుటుంబాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. సర్వే మాస్టర్ ట్రెనర్ లక్ష్మరెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిమెప్మా పిడి గీతా, ఆర్డీఓ పాండు,ఎంపిడిఓ రాజేష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీఓ అశోక్, ఎంఈఓ కృష్ణ, ఏపీవో అర్చన, ఎపియం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా భవన్స్ దివాళి మేళా





నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భెల్ టౌన్షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్లో మంగళవారం సాయంత్రం మిలాప్ స్నేహ సమ్మేళన్ - 2024 దివాళి మేళాను ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవన్స్ హైదరాబాద్ కేంద్ర చైర్మెన్ గోపాలకృష్ణన్ మరియు భెల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గోపాల కృష్ణన్ మాట్లాడుతూ.. భెల్ భవన్స్ పాఠశాల ప్రతి సంవత్సరం దీపావళి పండుగ ముందు మేళాను ఘనంగా నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉపాధ్యాయులు, యాజమాన్యం అంగరంగ వైభవంగా మేళా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సహాయ సహకారాలతో ఈసారి కూడా దివాళి మేళాను ఘనంగా నిర్వహించామన్నారు. మేళాలో సుమారు 110 స్టాల్ల తో విద్యార్థులు గేమ్స్ మరియు వివిధ రకాల తినే పదార్థాలను స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, భెల్ ప్రాంతవాసులు మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేళా సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం లక్కీ డ్రా మరియు వివిధ విభాగాలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భానునిర్మల తదితరులు పాల్గొన్నారు.

భెల్ ఈడిని కలిసిన ఎస్సీ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-రామచంద్రాపురం:



భెల్ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బికే రాజాను బుధవారంకలసి పూల మొక్కను అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈడి జన్మదినం సందర్భంగా ఎస్సీ అసోసియేషన్ సభ్యులు ఈడీని ప్రత్యేకంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ , కోశాదికారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయి





నవతెలంగాణ-జహీరాబాద్

ఉద్యోగులు తమ విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ కౌన్సిలర్ రాములు నేత, టీ బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర తులసిరామ్ రాథోడ్‌లు అన్నారు. జహీరాబాద్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఆర్టీసీ ఉద్యోగి రాము పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో వారు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామును ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగం కొందరు పొందుతారని.. కానీ అందరూ విరమణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ అకౌంట్స్ మోహన్, డిప్యూటీ సూపరింటెండెంట్ మెకానికల్ బంగి నాయక్, టీ బేస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవ్వాణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ బానోత్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చవ్వాణ్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం ఐకెపి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్, అధికారులు ప్రారంభించారు. జిన్నారంతో పాటు ఉట్ల గ్రామంలో కూడా ఐకెపి వైర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శివరాజ్, గోకర్ జనార్దన్ గౌడ్, నాయకులు మహేందర్ రెడ్డి, జహంగీర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం నరేందర్, నిర్వాకులు లత, కర్ణాకర్ మున్ని నరసి ంహులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సూర్య గ్లోబల్ స్కూల్‌లో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్‌లోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో దీపావళి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భారీగా హాజర య్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక అలంకరణలు, ఆనందో త్సాహాలతో ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రత్యేకంగా 'సూర్య' అనే ఆకారంలో నీరాజనంగా డిజైన్ చేసిన దీపాలు, విద్య, విజ్ఞానాలను దీప కాంతులను వెలిగించాలన్న సూర్య గ్లోబల్ స్కూల్ సంకల్పాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో సూర్య ది గ్లోబల్ స్కూల్ ఫౌండర్ చైర్మన్ దామోదర్ రావు, చైర్మన్ నరసింగ రావు, సీనియర్ ప్రిన్సిపల్ అండ్ ట్రస్టీ లక్ష్మీ ధరిత్రి, అకాడమిక్ ఇంచార్జ్ శ్రీలత, అమీన్పూర్ ప్రిన్సిపల్ వాణి లంక, అడ్మిన్ హెడ్ విరాట్ పాల్గొన్నారు.

నైపుణ్యం కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-జహీరాబాద్



విధి నిర్వహణలో నైపుణ్యతను కనబర్చిన వారికి ప్రతినెలా సంస్థ పురస్కారాలను అందిస్తున్నదని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక డిపో ఆవరణలో ఈ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇంచార్జ్ బంగి నాయక్‌లు హాజరై అవార్డు గ్రహీతలను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న బి.రామ్ ఎడిసికి సన్మాన కార్యక్రమం జరిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బి.రామ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ఐదేండ్లుగా శ్రమించాం.. అభివృద్ధి చేశాం

- ప్రజాసంక్షేమమే మా ధ్యేయం
- అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాల్టీని అన్నివిధాలుగా తీర్చిదిద్దామని, ఐదేండ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ వస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అన్ని కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రయత్నించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అక్కడక్కడా మిగిలిపోయిన పనులను సైతం తర్వలోనే పూర్తి చేస్తామన్నారు. అంతకుముందు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.10.40కోట్లను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, శానిటేషన్, మెయింటెన్స్ వర్క్, హరితహారం ప్రతిపాదనలతో పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కౌన్సిల్ సభ్యులు ఆయా వార్డుల్లోని రోడ్లు, యూజీడీకి సంబంధించిన పనులపై చర్చిం చారు. వెంటనే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్తగా విలీనమైన 6 గ్రామపంచాయతీల్లో అత్యవసరమైన పనులకు కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల తెలిపారు. ప్రజాసమస్యలను వెంటవెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కౌన్సిల్ సభ్యులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఆర్‌ఓ పి.మధుసూదన్ రెడ్డి, డీఈ వెంకటరమణ, ఏఈలు ప్రవీణ్, రామకృష్ణ, రాజేష్, పూర్ణేశ్వరి, ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆగని అక్రమ మొరం తవ్వకాలు..

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల పరిధిలోని దుద్యాల గ్రామ శివారు ప్రకృతి వనం సమీపంలో అక్రమ మొరం తవ్వకాలు మళ్లీ యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. 85 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమి నుంచి గత వారం క్రితం అక్రమంగా మొరం తరలిస్తుండగా.. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి తవ్వకాలను నిలుపుదల చేశారు. అయితే వారం రోజులు గడవకముందే అదే స్థలం నుంచి కాంట్రాక్టర్ శ్రీశైలం మళ్లీ యథేచ్ఛగా తవ్వకాలు మొదలు పెట్టారు. బుధవారం రోజున హిటాచీల సాయంతో తవ్వకాలు జరిపారు. సమాచారం తెలియడంతో అక్కడికి తహసీల్దార్ సిబ్బంది వెళ్లగా.. 85వ సర్వే నెంబర్ నుంచి మొరం తరలిస్తున్నా 87వ సర్వే నెంబర్ నుంచి తరలిస్తున్నట్టు అక్కడికి వెళ్లిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి చెప్పి పంపించడం గమనార్హం. అనుమతుల ప్రాసెస్ పూర్తి కాకు ండానే.. అనుమతులు ఉన్నాయని తవ్వకాలు జరుగుత ున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు సరిగ్గా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి మొరం తవ్వకాలను నిలిపివేయాలని కోరుతున్నారు.

ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మొరం తవ్వకాలు చేపడుతున్నారని వచ్చిన సమాచారంతో కార్యాలయ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించామన్నారు. 87 సర్వే నంబర్‌లోని తమ పట్టా భూమి నుంచి మొరం తవ్వకాలు చేపడుతున్నట్టు కాంట్రాక్టర్ చెప్పారన్నారు. అయితే సోమవారం రోజున కొలతలు చేపట్టి హద్దులను గుర్తిస్తామన్నారు. తహసీల్దార్ సర్టిపై చేసిన తర్వాతనే మొరం తవ్వకాలను చేపట్టాలన్నారు.

గీతంలో ఉత్సాహభరితంగా 'రాష్ట్రీయ ఏక్తా దివస్'

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్-లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లు బుధవారం సంయుక్తంగా 'జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని' ఉత్సాహభరితంగా నిర్వహించాయి. భారతదేశ ఏకీకరణ కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గీతం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు ఘన నివాళులు అర్పించి, జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఐక్యతా స్ఫూర్తికి అనుగుణంగా, విద్యార్థులు తమ సమిష్టి బలాన్ని, సంఘటిత సమాజాన్ని పెంపొందించే అంకితభావానికి ప్రతీకగా 'ఐక్యతా నడక'లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నడక సంఘీభావం, పరస్పర గౌరవం ప్రాముఖ్యతను చాటిచెప్పింది. జాతీయ ఐక్యతపై దృష్టి సారించ దంతో పాటు, శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను కూడా గీతం నొక్కి చెప్పింది. జాతీయ సమగ్రత, వ్యక్తిగత శ్రేయస్సు కోసం, సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థులు ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- కల్హేర్



మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణ గౌడ్.. తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ రకానికి రూ.2300, సన్న రకం వారి ధాన్యానికి బోనస్ 500 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఏఈఓ కృష్ణవేణి , సీఈవో బ్రహ్మం, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, సొసైటీ డైరెక్టర్లు ఎర్ర దేవయ్య బేగరి రాజు ,పెండ రాములు, మల్దొడ్డి గోపాల్, జంగం చంద్రప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖయ్యూం, గ్రామ నాయకులు, గ్రామ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర సర్వేపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-న్యాల్‌కల్



న్యాల్‌కల్ ఎంపీపీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఏన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు ప్రధాన శిక్షకులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్‌లు అవగాహనా శిక్షణ ఇచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 6 తేదీ నుంచి 18 తేదీ వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాల న్నారు. ప్రతి ఇంటిలో కుటుంబం నుంచి 54 ప్రశ్నలకు సమాచారం తీసు కోవా లన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాపాస్ పుస్తకం పూర్తి వివరాలు సేకరించి ఫామ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, ఎంపీడీవో రాజశేఖర్, ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, ప్రధాన శిక్షకులు వెం కటరెడ్డి, శ్రీకాంత్, మండల ఏవో అవినాష్ వర్మ, ఏపీఓ రంగారావు, ఐసీడీసీ సూపర్వైజర్ అనిత కుమారి, పంచా యతీ సెక్రటరీలు ధనరాజ్, కృష్ణప్రతాప్ రెడ్డి, తిరుపతి, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఉన్నారు.



వట్‌పల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇంటింటి సమగ్ర సర్వేపై ఎంపీఓ అధ్యక్షతన బుధవారం అవగాహనా సదస్సు ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి మాట్లాడుతూ.. వచ్చేనెల 6 నుంచి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో సమగ్ర సర్వే చేపట్టుటకు ఎవరెవరు కలిసి సమగ్ర సర్వే చేపట్టాలో షెడ్యూల్ ప్రకారంకచ్చితంగా వివరాలను పొందుపరచాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు సమగ్ర సర్వే చేపట్టుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతోపాటు అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిపిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట జాగ్రత్తలు తప్పనిసరి



నవతెలంగాణ-కోహిర్

దీపావళి పండగ పూట టపాకాయలు పేల్చేటప్పుడు గానీ దీపాలు వెలిగించే సమయంలో గానీ ప్రజలు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సతీష్ సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు పిల్లలను ఒంటరిగా వదిలేయొద్దన్నారు. కరెంటు తీగల వద్ద బాణాసంచా కాల్చొద్దన్నారు. అలాగే పండుగపూట అని పేకాట ఆడొద్దని.. ఒకవేళ ఆడుతూ దొరికితే కేసులు తప్పవని హెచ్చరించారు.

నీటి కొరత తీర్చిన అధికారులు..



నవతెలంగాణ-నిజాంపేట

గ్రామంలో గత వారం కింద నవతెలంగాణ పేపర్‌లో వచ్చిన వార్త దళితవాడలో నీటి కొరత అనే వార్తకు స్పందిస్తూ మండల అధికారులు అనగా ఏఈ మిషన్ భగీరథ ఎంపీడీవో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ మిషన్ భగీరథ హెల్పర్లు, వాటర్ మేన్ అందరూ కలిసి ఎస్సీ కాలనీకి చివరి నల్ల వరకు త్రాగునీరు రాకపోవడానికి కారణాన్ని గమనించి ఎవరైతే మిషన్ భగీరథ నల్లాలకు మోటర్లు బిగిస్తున్నారు. అట్టి ఏరియాలో కరెంటు సరఫరాను 45 నిమిషాల పాటు నిలిపివేస్తూ ఫ్లో కంట్రోల్ వాలును తీసిన వారికి మళ్లా బిగించి నీటి ట్యాంకు దగ్గర రెండు గేటు వాళ్లను ఉపయోగిస్తూ రెండు షిఫ్టుల్లో నీటి సరఫరా ఎస్సీ కాలనీ మిగతా కాలనీలా అన్నిటికీ కూడా భగీరథ నల్లల ద్వారా నీరు సరఫరా జరుగుతుంది. ఇట్టి సమస్యను అధికారులు నీటి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు


సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

సమగ్ర కుటుంబ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రఫీ కునేసా సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి సర్వేపై శిక్షణ కల్పించారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఇంటింటికి తిరిగి సర్వే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది సెలవులు పెట్టకుండా నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేస్ బాయ్, ఎంపీఓ విట్టల్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన జహీరాబాద్ మున్సిపల్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక మొక్కను అందజేశారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో బుధ వారం పౌర హక్కుల దినోత్స వం రెవెన్యూ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో ఎవరైనా దళితులను కులాల పేరుతో దూషించిన అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరుగు తుందన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఏలాంటి అల్లర్లకు తావివ్వకుండా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, వీఆర్ఏ రాజలింగం, గ్రామస్తులు,పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతితో పాటు మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ క్రాస్ రోడ్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది చేరుకొని వివరాలు సేకరించారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రేగోడు మండలం పెద్ద తండాకు చెందిన మెగావత్ రమేష్, బాచేపల్లి తండాకు చెందిన సురేష్‌లు పెద్ద శంకరంపేట నుంచి రేగోడుకు బైక్‌పై వెళ్తుండగా మల్కాపూర్ చౌరస్తాలో బైక్ అదుపుతప్పి ముందుగా ఉన్న ఇనుప మెట్లను ఢీ కొట్టారు. దీంతో రేగోడు మండలం పెద్ద తండాకు చెందిన మెగావత్ రమేష్ (46) అక్కడికక్కడే మృతి చెందాడు. బాచేపల్లికి చెందిన సురేష్ కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామ శివారులోని గోపని చెరువులో ప్రమాదవశాత్తు వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పేట ఏఎస్ఐ విటల్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేటకు చెందిన నాందేడ్ సునీల్ కుమార్ అతని స్నేహితుడు చంద్రశేఖర్ ఇరువురు మంగళవారం సాయంత్రం కమలాపూర్ గోపాల చెరువు చివరన చెట్టు కింద కూర్చొని మద్యం సేవించడంతో పాటు చిన్నపాటి విందు చేసుకున్నారు. అనంతరం చెరువులో మద్యం మత్తులో ఈతకు దిగారు. నాందేడ్ సునీల్ కుమార్ మత్తులో ఉండడంతో ప్రమాదవశాత్తు చెరువులోనే మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం పోలీసులు గజఈతగాళ్లతో చెరువులో గాలించగా సునీల్ కుమార్ మృతదేహం లభించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిడుగు పడి ఇద్దరు మృతి



నవతెలంగాణ-టేక్మాల్

పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని ధనురా గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన దాకూరి భరత్ (16), బండారి బేతయ్య (45), వీరిద్దరూ గొర్ల మేపడానికి వెళ్లారు. బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా గాలి, వాన, ఉరుములు, మెరుపులతో, కూడిన వర్షంతో పాటు పిడుగు పడింది. దీంతో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. గొర్లు ఇంటికి చేరుకోగా మనసులు రాకపోవడంతో వారిని వెతుక్కుంటూ కుటుంబీకులు బయలుదేరారు. శవాలుగా పడి ఉండడంతో పిడుగు పడిందని నిర్ధారించుకొని, శవాలను ఇంటికి తీసుకొని వచ్చారు.

దాకూరి భరత్ ఫైల్ ఫోటో


బండారి బేతయ్య

కుల గణన పై అవగాహన

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కుల గణన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులకు కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్న కుల గణన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించనుదని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో ఇంటింటి సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న ఈసందర్భంగా కుల గణన కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీవో విఠల్, ఎంపివో రియాజ్ దీన్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏపిఎం రామకృష్ణ, మాధవ చారి, అంగన్వాడీ సూపర్వైజర్‌లు శ్రీశైలమ్మ, కృష్ణవేణీ, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న రాజిరెడ్డి మదన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామానికి చెందిన సోమన్న గారి మాణిక్య రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం అంత్యక్రియలకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిలుముల శేష సాయి రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మాణిక్య రెడ్డి సీనియర్ నాయకుడు గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడపడానికి ముందుండి నడిపించాడని ఆయన ఉమ్మడి కౌడిపల్లి మండలానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారని సేవలు కొనియాడరు. ఆయన ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- తహసీల్దార్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ-దుబ్బాక

నవంబర్ 6 నుంచి తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోతున్న 'సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే'ను పకడ్బందీగా నిర్వహించాలని తాహసీల్దార్ సంజీవ్ కుమార్ అన్నారు. అందులో భాగంగా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ,పలు అంశాలతో కూడిన సర్వేను చేపట్టాల్సిన విధివిధానాలపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు బుధవారం దుబ్బాక మున్సిపాలిటీ కేంద్రంలోని ఐటీసీ భవనంలో మాస్టర్ ట్రైనర్ మనోహర్‌చే అవగాహన కల్పించారు. సర్వేలోని అంశాల పట్ల పలు సూచనలు చేశారు. ఎంపీడీవో భాస్కర శర్మ, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, డిప్యూటీ తాహసీల్దార్ సందీప్, ఎంపిఓ నరేందర్ రెడ్డి, ఏపీఎం కృష్ణారెడ్డి, ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు

కోతల్లో నిమగ్నమైన హార్వెస్టర్లు

- పొలాల్లో హార్వెస్టర్ల జోరు
- పంట కోసేందుకు రైతుల ఆరాటం
- కమ్ముకొస్తున్న కారుమబ్బులు
- వాతావరణం మార్పులతో ఆగమాగం
- కొనుగోళ్లు వేగవంతం చేయాలని మొర



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పంట పొలాల్లో హార్వెస్టర్లతో వరికోతలు జోరుగా సాగుతున్నాయి. కమ్ముకొస్తున్న కారు మబ్బులను చూసి రైతులు చేతికొచ్చిన పంటను కోసేందుకు ఆరాటపడుతున్నారు. వాతావరణం మార్పులతో రైతన్నల్లో గుబులు పెరిగి పంటను కోసేందుకు పోటీ పడుతున్నారు. కొందరు రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే ధాన్యాన్ని నిల్వ చేసుకొని ఎప్పుడు కొనుగోలు చేస్తారా, అని ఎదురుచూస్తున్నారు. అధికారులు స్పందించి కొనుగోళ్లలో వేగం పెంచాలని మొర పెట్టుకుంటున్నారు.

పంటను కోసేందుకు పోటా పోటీ..

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన దశలో ఎలాంటి నష్టం జరగకుండా రైతులు జాగ్రత్త పడుతున్నారు. తమ పొలాలను కోసేందుకు పోటీ పడుతూ, హార్వెస్టర్ల నిర్వాహకులను ఆశ్రయిస్తున్నారు. ఓ వైపు పంట చేతికి రావడం, మరోవైపు వాతావరణంలో మార్పులతో ఎప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో తెలియక ఆగమాగమవుతూ పంట కోతల్లో నిమగ్నమవుతున్నారు. చేతికంది వచ్చిన పంటను ఎలాగైనా దక్కించుకోవాలనే తాపత్రయం రైతన్నల్లో కనిపిస్తోంది.

కొనుగోళ్లలో వేగం పెంచండి.

కొందరు రైతులు వరికోతల్లో నిమగ్నమై ఉండగా ఇప్పటికే కోతలు పూర్తి చేసిన మరికొందరు రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలతో పడిగాపులు కాస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేస్తూ యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టేలా నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పెట్లోళ్ల సంజీవ రెడ్డిని ను కర్షకులూ కోరుతున్నారు.

మెదక్ అభివృద్ధికి నూతన విజన్‌కు శ్రీకారం

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మాస్టర్ ప్లాన్ అందజేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు
- నూతన పీజీ కళాశాల అనుమతికి వినతి

నవతెలంగాణ-మెదక్

మెదక్ ప్రాంత అభివృద్ధికై ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు నూతన విజన్‌కు శ్రీకారం చుట్టారు. పలు శాఖల ద్వారా జరిగే అభివృద్ధిపై, ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్‌ను కేటాయించాలని ఆయన బుధవారం హైద్రాబా ద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సంక్షేమ అభివృద్ధికి అవసరమయ్యే నిధులను కేటాయించాలని వినతి పత్రాని అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సుదీర్ఘం గా చర్చించినట్టు వివరించారు. నూతనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, హవేళిఘణపూర్, నిజాంపేట, మెదక్ రూరల్‌తో పాటు పాపన్నపేట మండలంలో నూతనంగా పోలీస్ స్టేషన్ భవనాలు,డ్రగ్స్ అండ్ కెమిస్ట్రీ కార్యాలయంను తిరిగి మెదక్‌కు తీసుకురావాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి, కోంటూర్ చెరువు సుందీరకరణ, పోచారం అభయారణ్యం, మినిట్యాం క్ బండ్‌తో పాటు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా, అంబేద్కర్ సర్కిల్, ధ్యాన్ చంద్ చౌరస్తాల సుందీరకరణ కోసం టీయూఎఫ్ఐడీసీ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చిల్డ్రన్స్ పార్క్, షాపింగ్ కాంప్లెక్స్, చర్చి అభివృద్ధి, మెదక్ ఖిల్లా, అత్యాధునికమైన వైకుంఠ ధామం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, స్లాటెడ్ ఇండ్ల నిర్మాణం, కోతుల బెడద నివారణ, మల్లం చెరువు అభివృద్ధితో పాటు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరినట్లు వివరించారు. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో బిటిరోడ్ల మరమ్మత్తులు, నూతన బిటిరోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, 4 లైన్ల రహదారి, సిసి డ్రైన్‌లు, బాక్స్ కల్వర్ట్‌లు, గెస్ట్ హౌజ్‌ల నిర్మాణం కొరకు ఆయా శాఖ నుంచి నిధులు మంజూరు చేయించాలని ఆయన ముఖ్యమంత్రికి వినతి పత్రానికి ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు

ఎమ్మెల్యే రోహిత్ రావు

మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన తన మాస్టర్ ప్లాన్ పై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి హామీనిచ్చినట్లు పేర్కొన్నారు.

ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల స్పెషల్ అధికారి గోవింద్ ఆధ్వర్యంలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమాన్ని అధికారులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో కుటుంబ సర్వే వివరాలను సేకరించాలని ఆదేశించారని, ఇట్టి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ సర్వే నవంబర్ 1 నుంచి 3 తారీకు వరకు ఇంటింటికి కుటుంబానికి సంబంధించి స్టిక్కర్ అతికించాలని అలాగే 6 నుంచి 18 తారీకు వరకు కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలన్నారు. ఈ సర్వేలో ప్రతి ఒక కుటుంబ సభ్యుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టా పాసుబుక్, వివరాలను అధికారుల కుతెలపాలని అలాగే వచ్చిన అధికారులకు మీ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలియజేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా కుటుంబ యాజమానులకు ఇబ్బంది కలగకుండా సానుకూలంగా సర్వే నిర్వహించాలని ఇనిమినేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజి రెడ్డి, తహసీల్దార్ సురేష్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఎంపీఓ ప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఆఫీసర్ శరత్, ఆర్ఐ ప్రీతి, ఇమాద్, మండలసర్వే సూపర్వైజర్ మల్లేశం, ఆయా గ్రామాల కార్యదర్శిలు, మహిళా గ్రూప్ సిఏలు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులు మెదక్ జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలో నిలపాలి

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



నవతెలంగాణ-పాపన్నపేట

విద్యార్థులు క్రీడల్లో మెదక్ జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలు నేలపాలని మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేట గత రెండు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో అత్యున్నత స్థాయికి ఎదిగి, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల వల్ల శారీరక దేహ దారుఢ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం ఎంతగానో మెరుగుపడుతుందన్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం విద్య వైపే వెళ్లే విధంగా చూస్తారని, అలాకాకుండా క్రీడల వైపు వెళ్తే దేశ స్థాయిలో కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు వస్తుందని గుర్తించాల్సిందిగా ఆయన సూచించారు. బాలికల కబడ్డీ పోటీల్లో అండర్ 17 లో కౌడిపల్లి మండలం మొదటి స్థానం, కొల్చారం రెండు స్థానాన్ని దక్కించుకుంది. ఇక అండర్ 14 లో చేగుంట మొదటి స్థానం, రెండో స్థానాన్ని కొల్చారం దక్కించుకుంది. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి రమేష్, జిల్లా పీఈటీల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, శ్రీధర్ రెడ్డి, పీడీ రమేష్, మధుసూదన్, మాధవరెడ్డి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొనగా, వీరికి అవసరమైన వసతుల కల్పించిన నాయకులు నిటలాక్షప్ప గౌస్‌లను డీఈవో రాధా కిషన్ ప్రత్యేకంగా అభినందించారు.

సమగ్ర కుల గణన చేపట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య





నవతెలంగాణ-టేక్మాల్

సమగ్ర కుల గణన సమర్థవంతంగా చేపట్టాలని మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులకు కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్న కుల గణన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించనుదని అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో ఇంటింటి సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న, కుల గణన కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీవో విఠల్, ఎంపివో రియాజ్ దీన్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏపీఎం రామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్వైజర్‌లు శ్రీశైలమ్మ, కృష్ణవేణీ, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, ు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- తాజామాజీ జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-మనోహరాబాద్

ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆలోచించకుండా యువత స్వయం ఉపాధిని కల్పించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యులు మహేష్ గుప్తా సూచించారు. బుధవారం మండలంలోని పరికి బండ గ్రామపంచాయతీ పరిధిలోని తుపాకులపల్లి గ్రామంలో బొల్లబోయిన నరేందర్ ఏర్పాటు చేసుకున్న కిరాణా దుకాణాన్ని ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదన్నారు. యువత వారికి ఉన్న నైపుణ్యాన్ని బట్టి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని, ఆసక్తి కలిగిన ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచ. శ్రీరామ్, గాంలి.ఆంజనేయులు, సాహెబ్, అశోక్, శ్రీశైలం, యెల్లం, బాలకృష్ణ, రాజు, పోచయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు, నవీన్, స్వామి, వినోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రాధా కిషన్





నవతెలంగాణ-కొల్చారం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఎన్యుమరేటర్లు కడ్బందీగా నిర్వహించాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్యుమరేటర్లకు నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వం నిర్వహించే సామాజిక ఆర్థిక సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అనువుగా ఉంటుందని చెప్పారు. ఇంటి నెంబర్ ఆధారంగా సర్వే ఉంటుందని, ఇందులో ప్రతి కుటుంబం సామాజిక ఆర్థిక కులాల వారిగా, రాజకీయ వివరాలను సేకరించాలని సూచించారు. ప్రతి గ్రామంలోని 150 మంది కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఇంటికి వెళ్ళి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. సర్వే పై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. తహసీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో కృష్ణ వేణి, ఏపీలో మహిపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టి జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ కులాల వారిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి
- బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలి. బీసీ సమగ్ర కులగనన చేపట్టాలి
- బీసీ సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి
- వృత్తి సంఘాల నాయకులు రమేష్ గౌడ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీసీ కులగణన చేపట్టి జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వృత్తి సంఘాల నాయకులు రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన బీసీ కమిషన్ బహిరంగ విచా రణ సందర్భంగా కమిషన్ చైర్మెన్ నిరంజన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బిసి జనాభా కుల గణన చేపట్టి జనాభాకు అనుగుణంగా చట్ట సభలలో రిజర్వేషన్లు పెంచాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బీసీలలో ఇంకా అనేక కింది వర్గాల కులాలవారు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని సంచార జాతులను గుర్తించి వారికి రాజకీయంగా ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్నారు. చేతివృత్తిదారులకు చేయూతనిచ్చే విధంగా, సమగ్రమైన బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని, చేతి వృత్తి దారులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, బీసీ జనాభాకు అనుకూలంగా స్థానిక సంస్థలకు బీసీ రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహించాలని, అన్ని గ్రామాల్లో వృత్తిదారుల భవనాలు నిర్మించాలని, అన్యాక్రాంతమవుతున్న చెరువులను కుంటలను కాపాడి మత్స్యకారుల జీవన ఉపాధి కల్పించాలన్నారు. ఈత తాటి చెట్ల పెంపకాలకు జీవో నెంబర్ 560 ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి కల్లుగీత కార్మికుల భవిష్యత్ తరాల యువకులకు ఉపాధి కల్పించాలని, బీసీ కార్పొరేషన్ నుండి వృత్తిదారులకు ఆర్థికంగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయా చేయాలి, రజక , క్షవరవృత్తిదారులు, చేనేత, కార్మికులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వాలని, చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం, ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని , బీసీ సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు.

టేక్మాల్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ హాస్పిటల్ బాచుపల్లి వారు స్థానిక గాంధీ భవన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. బీపీ, షుగర్, పీడియాట్రిక్, మల్టీస్పెషల్టి, ఆర్థో, జీఎం, జీఎస్, ఒప్తనల్ తదితర సబ్బులపై వైద్య సేవలు అందిస్తున్నట్లు డా.నయింరాజ్, క్యాంపు మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. మరేదైనా సమస్యలు ఉంటే వారికీ బాచుపల్లి అకాడమీ 300 పడకల హాస్పిటల్ నందు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, డాక్టర్ల బృందంచే వైద్య సేవలు అందించబడతాయని వారు తెలిపారు. అలాగే హాస్పిటల్ నందు ఉచిత వైద్య సలహాలు, ఉచిత భోజనం, గర్భిణీలకు ఉచిత కాన్పులు, ఉచిత సౌకర్యం, రక్త మూత్ర పరీక్షలు కూడా ఉచితంగా చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. మందులు మాత్రం రోగులు కొనుగోలు చేసుకోవలని అన్నారు. కావున మండల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హేమంత్ రెడ్డి, మేఘన, స్టాఫ్ నర్సులు ధనలక్ష్మి, శ్రావణి, పుష్పలత, సాయిప్రసాద్, పీఆర్ఓ తదితరులు పాల్గొన్నారు

పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దఫా దఫాలుగా చేసిన పోరాట ఫలితంగానే సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని కేవీపీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్‌ల, సంక్షేమ భవన్‌ల ముట్టడి లాంటి ఆందో ళన పోరాటాల ఫలితంగా ప్రభు త్వం మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచిందన్నారు. మెస్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330 వరకు, 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540 వరకు, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100 వరకు పెంచి ందన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదురొ ్కంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.



సామాజిక అసమానతలు పాటించొద్దు

-ఆర్ఐ భాను ప్రకాష్, ఏఎస్ఐ కృష్ణంరాజు



నవతెలంగాణ-రాయపోల్

సామాజిక అసమానతలు పాటించవద్దని మనుషులందరూ సమానమేనని కులమత బేధాలు పాటిస్తూ వివక్షత చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని రాయపోల్ ఆర్ఐ భాను ప్రకాష్, ఏఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ-ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల 30 లేదా 31 తేదీన ఒక్కో గ్రామం చొప్పున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడిలో, బడిలో సామాజిక అసమానతలు లేని కుల వివక్ష ఎక్కడ చూపించరాదన్నారు. కులమత బేధాలు లేకుండా మనుషులందరూ సమానమే అని తెలిపారు. ప్రజలకు హక్కులు, చట్టాల మీద పూర్తి అవగాహన పెంచుకోవాలి అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా వచ్చే నిధుల గురించి తెలియజేస్తూ, వాటిని ఉపయోగించుకొని దళిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడా నికి ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించా మన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మహేష్, ఆశ వర్కర్, వివిధ కుల సంఘాల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 31 అక్టోబర్ 2024 | www.navatelangana.com

చదువే శాశ్వతం.. వ్యసనం బానిసత్వం

- కేజీబీవీ అవగాహన సదస్సులో ఎస్ఐ క్రిష్టారెడ్డి
- నూతన చట్టాలు, షీ-టీం విధులపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-బెజ్జంకి

బంగారు భవిష్యత్తుకు చదువే శాశ్వతమని..చెడు వ్యసనాలు జీవితానికి బానిసత్వమని క్రమశిక్షణ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయి అవకాశాలను మేరుగుపర్చుకోవాలని ఎస్ఐ క్రిష్టారెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు ఎస్ఐ క్రిష్టారెడ్డి మహిళల రక్షణ చట్టాల, షీటీం విధులు, షీటీంతో పొందే రక్షణ, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ నేరాలు, మహిళల భద్రతకు పోలీసులు తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు.విద్యార్థి దశ చాలా కీలకమని, కష్టపడే తత్వం అలవర్చుకుని చదువుపై దృష్టి సారించాలని ఎస్ఐ క్రిష్టారెడ్డి ప్రత్యేకంగా సూచించారు. ఏఎస్ఐ శంకర్ రావు, సిద్దిపేట షీటీం బృందం కిషన్,ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, విద్యాలయ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సబ్సిడీ వినియోగించుకోండి

- ఏఈఓ సింధుజ




నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట రైతులు ఆయిల్ ఫామ్ పంట పై అందించే సబ్సిడీ వినియోగించుకోవాలని ఏఈఓ సింధుజ అన్నారు. బుధవారం మోత్కుపల్లి గ్రామంలోని అందే వెంకటయ్య ఆయిల్ ఫామ్ తోటని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగు ఏండ్లకు దిగుబడి మొదలై 30 ఏళ్ల వరకు వస్తుందని తెలిపారు. అంతేకాకుండా మొదటి మూడు ఏండ్ల వరకు అంతర పంటలు కూడా వేసుకోవచ్చని అన్నారు. చీడ పీడల బెడద ఉండదని, ఎకరాకు 57 మొక్కలు పెట్టుకోవాలని, తెలంగాణ ఉద్యానవన శాఖ వారు మొక్కలపై డ్రిప్పు సబ్సిడీ అందిస్తోందని తెలియజేశారు. మార్కెటింగ్ సమస్య కూడా ఉండదని, ఒకసారి దిగుబడి మొదలైతే రైతులకు లాభాలే ఉంటాయని తెలియజేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలం రామవరం గ్రామంలో నీటి సమస్య తీర్చడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అడిగిన వెంటనే మూడు సింగిల్ ఫేస్ మోటార్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం ఈ మోటార్లను బిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుంటామని తెలియజేశారు. మోటార్ల మంజూరుకు సహకరించిన జంగపల్లి ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శేరి కనుకయ్య, మాజీ ఎంపీటీసీ లింగాల కనకయ్య, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నవీన్, ఎండి బషీర్, సీనియర్ నాయకులు ఎడబోయిన మహేందర్ రెడ్డి, లింగాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదల తొలగింపు

నవతెలంగాణ-జగదేవపూర్



రోడ్డుకు రోడ్డుకు ఇరువైపులా గల ముళ్ళ పొదాలను తొలగించినట్లు జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ నుంచి గజ్వేల్ వెళ్లే మార్గంలో గల ఆలిరాజ్ పేట బ్రిడ్జి వద్ద ముళ్ళ పొదాలను తొలగుంచినట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో ఇక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగినట్లు గుర్తించమన్నారు. ఆయా గ్రామాల్లో కూడా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు కూడా రోడ్డు ప్రమాదాల నివారణకై మూలాల వద్ద చెట్లను తొలగించి రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించి తమ ఆరోగ్యాలను కాపాడుకొని కుటుంబాలకు భరోసాగా ఉండాలని అన్నారు.

సర్వేపై నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు..

- డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, ఎంపీడీవో గణేష్ రెడ్డి


నవతెలంగాణ-మిరుదొడ్డి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని, ప్రతి ఒక్కరు సహకరిం చాలని డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, గణేష్ రెడ్డిలు కోరారు. మండల కేంద్రంలో సర్వేపై అంగన్వాడీ, ఐకేపీ, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి నవంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమనేటర్ ఉండేలా, ఎన్యుమనేటర్ బ్లాక్ మ్యాపులను ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర సర్వేలో ఉన్న ప్రశ్నలు క్లుప్తంగా అధికారులు వివరించారు. ఎవరికైనా సందేహాలు ఉంటే నివృతి చేయాలి. సర్వేకి వెళ్లే అధికారులు కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజ్‌కుమార్ కొండల్ రెడ్డి, అంగన్వాడీ , ఐకేపీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


మామిడి, ఆయిల్ ఫామ్ బిల్లులు అందజేత

నవతెలంగాణ-నంగునూరు



మామిడి, ఆయిల్ ఫామ్ తోటలకు సంబంధించిన ఎరువుల బిల్లుల చెక్కులను బుధవారం రైతులకు అందించి నట్లు టెక్నికల్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలం అక్కెనపల్లి గ్రామంలో రూ.2.20లక్షల చెక్కులను రైతులకు అందజేశామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. లక్ష్మప్ప ఆదేశానుసారంగా క్షేత్ర స్థాయి పర్యటన చేశామని చెప్పారు. ఏఏ రైతుల బిల్లులు ఎక్కడి వరకు ఆగాయే నివేదికను తయారు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే రైతులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిప్పని నాగేందర్, సీనియర్ మేటు సాయి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఆర్డీవోగా చంద్రకళ బాధ్యతలు




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఆర్డీవోగా వివిఎల్ చంద్రకళ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆర్డీవోల బదిలీల్లో భాగంగా గజ్వేల్ ఆర్డీవోగా పనిచేసిన బన్సీలాల్ నాగర్ కర్నూలు జిల్లా కొల్లూరు ఆర్డిఓగా బదిలీపై వెళ్లారు. హైదరాబాదులో పబ్లికేషన్ అండ్ ఎడ్యుకేషన్ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రకళ గజ్వేల్ ఆర్‌డీఓగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలతోపాటు ప్రజా సమస్యలపై దృష్టి పెడతామన్నారు.

అంగడికిష్టాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం


నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలో అంగడికిష్టాపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ హజరై మాట్లాడు తూ గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా కలసి మెలసి ఉండలన్నారు. అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామంలో బాల్య వివాహాలు, బడిఈడు పిల్లలను వెట్టి చాకిరి చేయిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను సరంక్షించాల్సిన బాధ్యత వారసుల పై ఉందన్నారు. భృణహత్యలుచేస్తే కటకటాల పాలు కాయమన్నారు. గ్రామంలో అందరూ స్నేహపూర్వకంగా మెలగలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, గ్రామస్థులు ,యువకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కొత్వాల్ యాద మృతిగిరి (55) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.బుధవారం మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మ్యాకల శ్రీనివాస్, బాయికాడి వెంకటేష్, నర్సింలు, గణేష్ తదితరులున్నారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన కస్తూర్బా విద్యార్థులు

నవతెలంగాణ-మర్కుక్



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేటలో నిర్వహించిన అండర్ 17, అండర్14 కబడ్డీ పోటీల్లో మర్కుక్ కస్తూర్బగాంధి పాఠశాల బాలికలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. బుధవారం పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సి. హెచ్.సరిత, ఉపాధ్యాయులు నాగదేవత, శ్రీలత, తదితరులున్నారు.

ఆదమరిస్తే అంతే


- రోడ్డు పై కల్వర్టు కింద ప్రమాదకరంగా గుంతలు
- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని వల్లంపట్ల, దూల్మిట్ట మండలం కూటిగల్, గ్రామాల మధ్య రోడ్డుపై కల్వర్టు కింద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కల్వర్టు కింద ప్రమాదకరంగా గుంతలు ఏర్పడిన వాటిని పూడ్చడంలో ఆర్అండ్‌బీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వాహన దారులు మండిపడుతున్నారు. రోడ్డుపై ఉన్న గుంతలు కనబడక ఎంతోమంది వాహనదారులు ప్రమాద బారిన పడ్డ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆవేద న వ్యక్తం చేస్తున్నా రు. నిత్యం మద్దూరు, చేర్యా ల, కొమురవెల్లి, మండలాల ప్రజలు, హనుమకొండ వెళ్లేందుకు ఇదే రోడ్డు మార్గం గుండా ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. రోడ్డుపై కల్వర్టు కింద ఉన్న గుంతలు ఏర్పడక ఇతర మండలాల నుంచి వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురై అవకాశం ఉందని వాహన దారులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోని రోడ్లపై కల్వర్టు కింద ఏర్పడ్డ గుంతలు పూడ్చడంలో విఫలమైన ఆర్అండ్‌బీ అధికారులపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు కల్వర్టుపై ఉన్న గుంతలను పూడ్చాలి



వల్లంపట్ల నుంచి కూటిగలు వెళ్లే బీటీ రోడ్డుపై కల్వర్టు కింద ఏర్పడ్డ గుంతలను ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే పూడ్చాలని డిమాండ్ చేస్తున్నాను. గుంతలతో ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల గురయ్యారు. వాహనదారులు ప్రమాదాలకు గురైన ఆర్అండ్‌బీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గుంతలను వెంటనే పూడ్చాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

పత్తి మార్కెట్ పరిశీలన




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని పత్తి మార్కెట్‌ను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మార్కెట్ సెక్రటరీ జాన్ వెస్లీ, డైరెక్టర్లు, తదితరులతో కూడిన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎంతో విలువైన మార్కెట్ స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రహరిగోడ నిర్మాణం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని కాపాడాలని నిర్ణయించి, త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తే సమస్యలు ఉండవని వారు తెలిపారు. అలాగే రైతులు పండించిన పత్తిని త్వరలోనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభిస్తామని, వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతిచోట ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అన్నదాతల సంక్షేమానికి మార్కెట్ పాలక మండలి కట్టుబడి పనిచేస్తుందని, ఎక్కడ అన్యాయం జరిగిన రైతులు తమ దృష్టికి తేవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన ప్రతి పంటను వివిధ కార్పొరేషన్లతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు.

సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులకు శిక్షణ

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి




నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డిఓలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి ట్రైనర్‌లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మాస్టర్ ట్రైనర్ లచే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సర్వేలోని ప్రశ్నలు, సమాధానాల గురించి ఇతరత్రా పూర్తి విషయాల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్‌లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు నియోజకవర్గానికి ఓకరు చొప్పున మాస్టర్ ట్రైనర్‌ని కేటాయించామన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఎన్యూమరేటర్ బ్లాక్ మ్యాప్‌లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా ఎంపిక చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

చల్లబడిన వాతావరణం

- ఆకాశం వైపు రైతుల చూపులు




నవతెలంగాణ-నంగునూరు

మండలంలో బుధవారం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మేఘాలు రైతులతో దోబూచులాడుతున్నాయి. చిరుజల్లులు పడేలా కనిపిస్తోంది. రెండు మూడు చినుకులు పడటంతో ధాన్యం కేంద్రాల్లో ఎండబోసిన వడ్లను రైతన్నలు దగ్గరకు పోసి టార్పాలిన్ కవర్లు కప్పి వర్షం నుంచి వడ్లు తడవకుండా రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి ఆకాల వర్షాల నుంచి వడ్లు తడవకుండా కాపాడాలని కర్షకులు కోరుతున్నారు. దీపావళి తర్వాత కొనుగోలు చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.ఏది ఏమైనప్పటికీ తొందరగా వడ్లను కొనుగోలు చేస్తేనే కొంత వరకైనా దళారుల బాద తప్పుతుందని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం, రోడ్ల మీద ఆరబెట్టినా ధాన్యంను కాపేడేందుకూ రైతులు ఉరుకులు, పరుగులు పెట్టారు. అంతే కాదు కోతకు వచ్చిన వరిపంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మర్కుక్



అధికారులు సమన్వయంతో పని చేసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సర్వే నోడల్ ఆదికారి ,మర్కుక్ తహసీల్దారు ఆరిఫా ఆదికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో ఎంపీడీవో అప్జలుద్దీన్ తో కలసి సర్వే పై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. నవంబర్ 6నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలన్నారు. సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తారన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సర్వే చేపడుతుందన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్లను అప్డేట్ చేయాలన్నారు. మండలంలో 6592 ఇండ్లు , 5మంది సూపర్ వేజర్లు,51 మంది ఎన్యుమరేటర్ ల తో సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. యంత్రాంగం సమన్వయంతో సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజలింగం, ఐకెపి ఎపీఎం ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్ వేజర్ దేబోరా రాణి, ఆర్ఐలు శ్రీధర్, యాదగిరి, ఐకెపి సిసిలు కవిత, కనకయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిఏలు, తదితరులున్నారు.

చెడు వ్యసనాలకు చెక్

- వ్యక్తిలో మార్పుకు నరసింహారెడ్డి ప్రయత్నం



నవతెలంగాణ- గజ్వేల్

చెడు వ్యసనాల బారిన పడిన వారిని సన్మార్గంలో పెట్టేందుకు ఆయన నడుము బిగించారు. ప్రతి ఏడాది 12 మందిని ఎంపిక చేసుకుని తన సొంత ఖర్చులతో అయ్యప్ప మాల వేయించుత న్నారు. వారికి ఎలాంటి ఖర్చులు లేకుండా శబరి యాత్ర ముగిసే వరకు వారి ఖర్చులన్నీ తానే భరిస్తారు. 41 రోజులపాటు పదుల సంఖ్యలో బిక్షపెడుతూ మన్నలు పొందుతున్నారు.ఆయనే గజ్వేల్ చెందిన దొంతరి నర్సింహారెడ్డి (గురు స్వామి).

ఆయన గురించి కొన్ని మాటల్లో...

కొంతకాలం కింద హైదరాబాదులోని సుభాష్ నగర్ డివిజన్ నరసింహ బస్తీలో స్థిరపడ్డారు. ఆయన 11 ఏళ్లుగా అయ్యప్ప మాల వేస్తున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన వారిని గుర్తించి మాల వేయించి వారిలో మార్పు చేస్తున్నారు. సూరారం కాలనీ ఏకలవ్య నగర్‌లో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద అయ్యప్ప మండపాలు ఏర్పాటు చేశారు. 13 మంది స్వామిలే కాకుండా ప్రతిరోజు 200 మంది స్వాములకు ప్రతిరోజు మధ్యాహ్నం బిక్షపెడుతున్నారు. ఈ భిక్ష నవంబర్ 25 వరకు కొనసాగుతుంది.

సాయం తృప్తునిస్తుంది-దొంతరి నర్సింహారెడ్డి

సాయం చేయడం తనకు తృప్తునిస్తుంది. తనకున్న కొంతలో సాయం చేయడంతో పాటు చెడు అలవాటులో పడ్డ మనసుల్లో మార్పు తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు. 13 ఏళ్లుగా మంచి ఫలితాలే వస్తున్నాయి. చాలామందిని మార్పు చేసే ప్రయత్నం చేశాను. తాను గజ్వేల్ ప్రాంతానికి చెందిన వాన్ని కాబట్టి ఇక్కడ కూడా కొందరిలోనైనా మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తా. భిక్ష కోరే స్వాములు 9010614048 నంబర్ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

అకాల వర్షాలతో అన్నదాతకు తిప్పలు

నవతెలంగాణ-దుబ్బాక




అకాల వర్షాలతో అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. దుబ్బాక పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీకి తమ పంటను అమ్ముకునేందుకు గత 20 రోజులుగా సుమారు 80 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంతో మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడిసి కొంతమేర వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా నేటికీ ధాన్యం సేకరణ ప్రారంభించలేదు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అకాల వర్షాలతో పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన రైతులు దొమ్మాట మల్లయ్య, బాలుగారి బాలవ్వ, కొలుపుల ఎల్లయ్య, చెక్కపల్లి పద్మ తమ కష్టార్జితం వర్షం పాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజులుగా మూడుసార్లు వర్షం కురిసి సుమారు 80 క్వింటా ళ్ల ధాన్యం నష్టపోవడం జరిగిందని ప్రభుత్వం వెంటనే ధా న్యం కొనుగోళ్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పౌర హక్కులపై అవగాహ కల్గిండాలి

నవతెలంగాణ-చేర్యాల: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ నరేందర్, తహసీల్దార్ కార్యాలయ టైపిస్ట్ రవీందర్ అన్నారు. చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపర మైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేష్, హాస్టల్ వార్డెన్ రాజయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరకే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి వరద రాజు పల్లి, గోవర్ధనగిరి, ఘనపూర్, బండారుపల్లి, చందాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని ఏర్పాటు చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరు కలిసి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోళ్ల విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని, అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు యెల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మోహన్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ చైర్మెన్ కురుమ యాదగిరి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ సిబ్బంది, పాల్గొన్నారు.

సోమవారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం

- గజ్వేల్ మార్కెట్ కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ- గజ్వేల్



సోమవారం నుంచి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలను ప్రారంభిస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం మార్కెట్ కార్యాల యంలో నవతెలంగాణతో మాట్లాడుతూ గజ్వేల్ మండలం లో 4, జగదేపూర్ మండలంలో 2 సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. పత్తిలో తేమశాతం 8 లేక అంతకన్నా తక్కువగా ఉండాలని కాని 1 శాతం పెరిగిన కనీస మద్దతు ధర తగ్గుతుందని, 12 శాతం కంటే ఎక్కువగా ఉంటే కొనగోలు చేయరన్నారు. అందుకే రైతులు తేమ లేకుండా చుసుకొని మద్దతు ధర పింజరకం- రూ 7.471 పొందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎంఎస్సీల్లో ఆన్లైన్ ఆధార్ ప్రామాణిక రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడిన పత్తి రైతుల వద్ద మాత్రమే సీసీఐ పత్తిని కొనుగోలు సాయంత్రం 6 గంటల వరకు చేస్తారని చెప్పారు. సీసీఐ పత్తి రైతులకు చెల్లింపు నేరుగా (ఆన్లైన్ ఈ పేమెంట్ సిస్టం) ఏబీపీఎస్/పీఎఫ్ఎంఎస్ ద్వారా ఆధార్ లింకు చేయబడిన బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తానన్నారు. పత్తిలో తేమశాతం 8- ధర రూ.7,521, 9 శాతం-రూ. 7,445.79, 10 శాతం- రూ.7,370.58, 11శాతం-రూ.7,295.37, 12 శాతం- రూ.7,220.16 ఉంటుందని తెలిపారు. రైతులు నిబంధన పాటించి పత్తిని విక్రయించుకోవాలని కోరారు.

మట్టి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని రంగన్నకుంట, మబ్బుకుంట, మైసమ్మవాగుతాండా పరిధిలో మట్టి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తండాలు ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. త్వరలోనే తారు రోడ్డు కూడా మంజూరు అవుతుందని తెలియజేశారు. అనంతరం ఐలయ్యను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేద రమేష్, ఉపాధ్యక్షులు బిక్షపతి, కోశాధికారి శ్రీనివాస్, గ్రామస్తులు సాంబరాజు, సతీష్, రమేష్, రాజు, పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో సేర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్, సీసీ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్, వివో అధ్యక్షులు శ్రీలత, మమత, వీఓఏ, సంతోష, కవిత , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరాట ఫలితమే

విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరచాలని చూస్తే, బీఆర్ఎస్ పోరాడి దాన్ని అడ్డుకుందని, ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ విజయమేనని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాం అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు రైతులకు ఉచిత కరెంటు అందిస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18,500 కోట్ల భారాన్ని తెలంగాణ ప్రజలపై మోపాలని చూస్తుందని ఆరోపించారు. విద్యుత్ నియంత్రణ మండలి మీటింగ్‌కు వెళ్లి ప్రజల తరపున గళం వినిపించి ఆ భారం ప్రజలపై పడకుండా ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ తన బాధ్యత నెరవేర్చిందన్నారు. ఇంతటి భారాన్ని ప్రజలపై మోపేందుకు చూసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలంగాణ ప్రజలపై మమకారం కలిగిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. ఇక ముందు కూడా తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దీపావళి పండగ సందర్భంగా బాలల గేయం

నవతెలంగాణ-తొగుట

(బాలల గేయము)
పాపల్లారా రారండీ!
దీపావళి కథ వినరండి!
నరకాసురుడను దానవుడు
సురల నరుల బాధించాడు!
అమరావతి పైదండెత్తి
అమర నాథుని వోడించి
దేవమాత కుండలములను
తెచ్చెను దనుజుడు భూమికిని
పదహారువేల భామలను.
బంధించి వేసెను చెఱలోను
వాని బాధలకు ఓర్వకను
వాసవుడంతట వచ్చియును
శ్రీ కృష్ణునికి శరణనగ
శ్రీ మతి సత్యతొ వేవేగ
బయలు దేరెను మాధవుడు
బవరముసేయ రమాధవుడు
సత్యాకృష్ణులు సమరమున
చంపిరి నరకుని శీఘ్రమున
పీడవిరిగెనని జనులంతా
వేడుక జేసిరి దినమంతా
వరుసగ దివ్వెలు వెలిగించి
పండగ చేసుకునిరి మురిసి
అదియె అదియె దీపావళి
ఆనందజ్యోతుల దీపాలవెళ్లి!!

కవి. బండకాడి అంజయ్య గౌడ్.

పెద్ద చెరువు మత్తడి స్థలం కోసం న్యాయ పోరాటం



-సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలో ఉన్న పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని సాదించేంత వరకు న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో తెలిపారు. మత్తడి స్థలాన్ని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు తుల్జా భవాని రెడ్డి, ఇతని అనుచరులు, వీరికి సహకరించిన ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులపై, చెరువు కట్ట సుందరీకరణ కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసి ఇతర పనులకు మళ్లించిన అధికారులపై గతంలో తెలంగాణ లోకాయుక్త హైదరాబాద్ కోర్టులో సీపీఐ(ఎం)కార్యకర్తలు కేసు వేయగా బుధవారం కోర్టుకు వెంకట మావో, పట్టణ కమిటీ సభ్యులు బోయిని మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ పెద్ద చెరువు ముత్తడి స్థలాన్ని పూర్వం నుంచి ముత్తడి నీటి పరివాహక ప్రదేశంగా, బఫర్ జోన్ గా ఉన్న ఈ స్థలాన్ని మత్తడి నీటీ ప్రవాహం లేనప్పుడు చేర్యాల ప్రజలు, ప్రజా అవసరాల కోసం, పశువుల సంతగా వాడుకున్నారని అన్నారు. ఈ స్థలాన్ని మున్సిపాలిటీకి ప్రజల అవసరార్థం వదిలివేయాలని పట్టు వదలకుండా న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ పోరాటంలో చేర్యాల ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

గ్రామంలో కుల మతాలు అతీతంగా కలిసి ఉండాలి



-ఎస్సై అపూర్వ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గ్రామంలో ప్రతి ఒక్కరు కుల మతాలు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. బుధవారం సిద్దిపేటరూరల్ మండల పరిధిలోని పుల్లూరు సీతారాంపల్లి గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించబడ్డాయని చట్టం ముందు అందరూ సమానులే అని తెలిపారు. గ్రామాల్లో సమస్య వస్తే కలిసి చర్చించుకొని సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా పోలీస్ శాఖకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా వ్యవస్థాపకులు కోదాది శ్రీను, రెవెన్యూ సిబ్బంది, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకట్, అంజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ పోగొట్టుకున్న నగదు అప్పగింత



-నిజాయితీని చాటుకున్న యువకుడు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్ పోగొట్టుకున్న నగదును నగదు దొరికిన ఓ యువకుడు కమిషనర్‌కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. కమీషనర్ నాగేందర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చేర్యాల-సిద్దిపేట రహదారిపై భద్రకాళి ఫంక్షన్ హాల్ వద్ద చిన్న యాక్సిడెంట్ జరిగిందని, అక్కడ గాయపడినవారిని కాపాడడానికి సహాయక చర్యలు చేపట్టడానికి తమ సిబ్బందిని ఆదేశిస్తుండగా పాకెట్ నుంచి రూ.39,500 పడిపోయాయి. అక్కడ జరిగిన ప్రమాదాన్ని చూడటానికి వచ్చిన మండల పరిధిలోని కొత్త దొ మ్మాట గ్రామానికి చెందిన తాండ్ర ఆంజనేయులు దంపతులకు దొరకగా అట్టి మొత్తం నగదు కమిషనర్‌విగా గుర్తించి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు అప్పగించారు. ఈ సంధర్భంగా అంజనేయులు నిజాయితీని మెచ్చుకుని అభినందించారు.

స్లాటర్ హౌజ్ ను వినియోగించుకోవాలి



-మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

ఇర్కోడ్ వద్ద 2 ఎకరాల స్థలంలో మాంసం విక్రయదారుల కొరకు అధునిక సౌకర్యాలతో స్లాటర్ హౌజ్ నిర్మించడం జరిగిందని, అక్కడ మాత్రమే మేకలను, గొర్రెలను వధించాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ వ్యాపారస్తులకు సూచించారు. పట్టణంలోని మాంసం విక్రయదారులతో పురపాలక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన మాంసాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన స్లాటర్ హౌజ్‌లో మాత్రమే మేకలను వధించాలని, అక్కడ డాక్టర్‌లు ముద్ర వేసిన తర్వాతనే మాంసాన్ని మార్కెట్లో విక్రయించాలని అన్నారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్, వనిత, కరుణాకర్, దిలీప్, మాంసం విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.


లింగాపూర్ చెక్ డ్యాంను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ వాగుపై నిర్మించిన చెక్ డ్యాం పూర్తిగా దెబ్బతినడంతో మరమ్మత్తు కోసం జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆదేశాలతో బుధవారం ఇరిగేషన్ డీఈఈ శ్యామ్, ఏఈఈ రమేష్, సతీష్‌లు చెక్ డ్యాం మరమ్మతు కోసం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డీఈఈ శ్యామ్, మాట్లాడుతూ లింగాపూర్ చెక్ డ్యాం ను పూర్తిగా పరిశీలించినట్లు, చెక్ డ్యాం నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేక మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, దుల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గునుకుల రామ్ రెడ్డి, దూలం నర్సింలు, రైతులు, పాల్గొన్నారు.


టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త



నవతెలంగాణ-గజ్వేల్

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను సంబరాలతో ముగించుకోవాలని, ప్రతి ఇంటిలో బాణాసంచాలు పేల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

సమగ్ర సర్వేపై అధికారులకు శిక్షణ



నవతెలంగాణ-మద్దూరు

నవంబర్ 6 నుంచి జరిగే సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల, సమగ్ర సర్వేపై మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో, దూల్మిట్ట రైతు వేదికలో మద్దూరు, దూల్మిట్ట, తహసీల్దార్‌లు ఎండిఏజీ రహీం, మధుసూదన్‌లు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపై మండల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్లకు, ఐకెపి సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్ మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే



నవతెలంగాణ-నంగునూరు

నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన (సెక్)సర్వే చేపట్టనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి పేర్కొన్నారు. బుధవారం నంగునూరు గ్రామ పంచాయతీలో 6 న చేపట్టే రూట్ మ్యాప్‌ను ఆమె పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పకడ్బందీగా సర్వే చేపట్టేందుకు గ్రామ స్థాయి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సరిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, ఎంపీఓ సత్యనారాయణ, డీఎల్పీఓ మల్లిఖార్జున్, ఏఎస్ఓ సంతోశ్, పంచాయతీ కార్యదర్శి వి. చంద్రకళ, గ్రామస్థాయి అధికారులు, కారోబార్ అశోక్ కుమార్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పల్లా కు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 22 నుంచి 26 వరకు నిర్వహించే శ్రీ మడేలయ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనాలని బుధవారం రజక సంఘం సభ్యులు జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

దీపావళి బాధలను తరిమే జ్ఞాన వెలుగు కావాలి



నవతెలంగాణ-సిద్దిపేట

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో జ్ఞాన వెలుగు దీపావళి చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని, దీపావళి దీపంత దివ్వెల దీపాల పండుగ అని, అజ్ఞానంద కారంలో కొట్టుమిట్టాడుతున్న మానవాళికి ఆనందాల దీపావళి జ్ఞానకిరణ వెలుగుల దారి చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-తొగుట:వైద్యం కోసం ఆర్థిక సాయం అందించిన ఎంపీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు మహేష్ బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అవడంతో ఆపరేషన్ అవసరం ఉన్నందున ఈ విషయం స్థానిక మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టి కి తీసుకెళ్ళాడు. స్పందించిన ఎంపీ రూ.2 లక్షల ఎల్‌ఓసి బాధితుడు మహేష్ అందించాలని మాజీ సర్పంచ్ కు అందజేశాడు. బాధిత కుటుంబ సభ్యులు ఎంపీకి, మాజీ సర్పంచ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి భద్రత జీవితానికి రక్షణ





- **జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి**

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రహదారి భద్రత జీవితానికి రక్షణ అని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ డా.అనురాధతో సంబంధిత శాఖల అధికారులతో డిస్టిక్ లెవెల్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశ నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర ఇతర అన్ని రకాల రహదారుల్లో ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారించేందుకు తగు భద్రత చర్యలను తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులను కలిపే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు లేని వద్ద కచ్చితంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. గుంతలను పూడ్చాలని అన్నారు. డైవర్షన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, రాజీవ్ జాతీయ రహదారిపై బ్లింకింగ్ లైట్లు అన్ని పనిచేసేలా చూడాలని, దుద్దెడ, కుకునూరుపల్లి, గౌరా రం, వంటిమామిడి గ్రామా ల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా రెయిలింగ్ సీడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దూరం పాటించి వైన్ షాప్‌లు ఉండేలా చూడాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ప్రయాణికులు దిగడానికి, ఎక్కడానికి ఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికులు వాహనదారులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండడం మూలంగా రహదారి ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ శాఖ వారు సూచించే నియమ నిబంధనలను డ్రైవర్లు తప్పక పాటించాలని అన్నారు. రోడ్లను దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రయాణికులకు, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నియం త్రణపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుటకు అందరు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో గల యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. మద్యపానం, ధూమపానం ఇతర డ్రగ్స్‌కు అలవాట యినా ప్రజలను గుర్తించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల డి అడిక్షన్ సెంటర్కు పంపి చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఎక్సైజ్ సూపరి ంటెండెంట్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి కొండలరావు, ఏసీపిలు మధు, పురుషోత్తం, సతీష్, సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, మురళి, కోర్ట్ మానిటర్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, జైల్స్, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం

-జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

కలెక్టరేట్ కార్యాలయంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సమావేశం బుధవారంనిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం 417 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకై సిద్ధంగా ఉన్నమని తెలిపారు. రైస్ మిల్లర్లు వారి మిల్లు యొక్క సామర్థ్యంను అనుసరించి వరిధాన్యం కేటాయించబడుతదని అన్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా మిల్లులకు వచ్చే వరిధాన్యాన్ని దింపుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైతే ప్రభుత్వ గడువు తేదీ లోపల సీఎంఆర్ డెలివరీ పూర్తి చేస్తారో వారికి ప్రభుత్వం దొడ్డుబియ్యం క్వింటాలకు రూ.30, సన్నబియ్యంకు రూ.40 క్వింటాలుకు అదనంగా మిల్లింగ్ చార్జీలు ఇవ్వబడుతున్నాయని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ , సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నచో మిల్లర్లకు సహకరించగలరని లీడ్ బ్యాంకు డిస్టిక్ మేనేజర్ హరిబాబును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జీ.తనూజ, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ బి. ప్రవీన్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కొండపాక

నవంబర్ 7న జరిగే మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం ప్రజా సంఘాల కార్యాలయం రవీంద్రనగర్ వద్ద మండల కమిటీ సమావేశం మూడోజు కనకాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ మండల మూడో మహాసభలు నవంబర్ 7వ తేదీన దుద్దెడ గ్రామంలో జరుగుతున్నాయని పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ మహాసభలో మండలంలోని స్థానిక సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒకటి రెండు తేదీలలో సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతాయని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ మహాసభలకు ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతాంగ కార్మిక పోరాటాలను నిర్వహించిన ఘనత పార్టీకే దక్కుతుందని కొనియాడారు. రాబోయే కాలమంతా ఎర్రజెండాదే అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ రేణులు కార్యకర్తలు నిరంతరం సైనికుల పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి, కొమురవెల్లి కనకయ్య, మూడోజు కనకాచారి, సురేందర్, నాయకులు కొమురయ్య, గడ్డమీది ఐలయ్య, నారాయణ, జగపతి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా నమోదు చేసుకోవాలి



-టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి

నవతెలంగాణ-చేర్యాల

మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోసం అర్హులైన ఉపాధ్యాయ, అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలతోపాటు కేజీబీవీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు ఓటు నమోదు కోసం అవగాహన కల్పించి, నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చిర్ర యాదగిరి మాట్లాడుతూ నవంబర్ 6న ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదుకు చివరి రోజుగా ఉందని,3 ఏండ్ల సర్వీసు ఉన్నత పాఠశాలలు ఆపై విద్యాసంస్థల్లో పూర్తి చేసుకున్న అర్హులైన ఉపాధ్యాయ,అధ్యాపకులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తన ఆరేండ్ల పదవి కాలంలో ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకై గళం వినిపించారని, ఉద్యోగుల పిఆర్సి, పదోన్నతులు, బదిలీలపై ఎన్నో పోరాటాలు చేశారని, దాని ద్వారా ఎంతోమంది ఉపాధ్యాయులు లబ్ది పొందారని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, తిరిగి ఈ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తున్నారని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, కాటం శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వర్, బి.విద్యాసాగర్, ఎన్.శ్యాంసుందర్, శ్రీధర్, బి.మధు, కుమారస్వామి, మహేందర్ రెడ్డి, శృతి, శ్రావణి నవనీత, సుజాత, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో సిద్దిపేట క్రీడాకారుల హవా



- **జాతీయ స్థాయికి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక**

నవతెలంగాణ-సిద్దిపేట

వరంగల్ జిల్లాలో ఈ నెల 28 నుంచి 30 వరకు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం అండర్ 17 జూడో క్రీడలు జరిగగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 19 మంది క్రీడాకారులు ఈ జూడో క్రీడ పోటీల్లో వివిధ వెయిట్ కేటగిరీలలో పాల్గొనడం జరిగిందనీ జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ సౌందర్య తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించడం జరిగిందనీ, మెడల్స్ సాధించిన వారిలలో సాహితి (-70) వెయిట్ కేటగిరి లో 3వ స్థానం, హారిక (-40) కేటగిరీలో మూడో స్థానం, అంజలి (-44) క్యాటగిరిలో మూడో స్థానం, అపర్ణ (-36) కేటగిరిలో మూడో స్థానం, కావ్య (-48) క్యాటగిరిలో మూడో స్థానం, విద్య (-57) క్యాటగిరిలో రెండవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అబ్బాయిలలో శ్రీ చరణ్ (-90) వెయిట్ కేటగిరీలో మూడవ స్థానం, పవన్ కుమార్ (-66) వెయిట్ కేటగిరిలో మూడవ స్థానం, రాఘవ టీఎస్ (-45) వెయిట్ కేటగిరీలో మొదటి స్థానం, రామ్ చరణ్ (-45) వెయిట్ కేటగిరీలో మొదటి స్థానం, వినీల్ (-100) వెయిట్ కేటగిరీలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయికి రాఘవ, వినీల్, రామ్ చరణ్ లు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి నవంబర్ 7 నుండి 11 వరకు జమ్మూ కాశ్మీర్ లో ఎంఏ స్టేడియం ఇండోర్ జమ్మూలో పాల్గొంటారనీ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

సమర్ధవంతమైన అధికారులుగా గుర్తింపు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా ఖజానా శాఖ అధికారి ఎస్. బాలరాజు, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి ఇరువురు అంకితభావంతో విధులు నిర్వహించి సమర్ధవంతమైన అధికారులుగా గుర్తింపు పొందారని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ఆ అధికారులకు విరమణ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన అధికారులను జిల్లా కలెక్టర్, అధికారులు సన్మానించి వారితో అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు అధికారులు ఓకే రోజు పదవి విరమణ పొందడం చాలా బాధాకరం.జేడితో నాకు మంచి అనుభందం ఉంది పిఆర్,ఆర్డి జాయింట్ కమిషనర్‌గా పనిచేసినప్పుడు ఎలాంటి సమస్యలు ఎదురైన సంప్రదింపులు జరిపాను. ఎల్లప్పుడు ఎంతో పాజిటివ్ గా కూల్ గా ఉండేవాళ్లు. డిటిఓ బాల్ రాజు చాలా మృదు స్వభావం కల వారు. డిటిఓ అనేది ఒక సవాలుతో కుడిన ఉద్యోగం. ఎవ్వరిని కూడా నొప్పించకుండా అలాగే రూల్స్ నీ బ్రేక్ చేయకుండా అందరితో కలుపుగోలుగా ఉంటు జిల్లాలో ఒక్క కంప్లైంట్ కూడా రాకుండా ఉద్యోగం నిర్వహించారు. వీరివురూ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సుఖసం తోషాలతో ఉండాలని కోరుకుంటున్న అని తెలిపి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డిఎస్సీడిఓ కవిత, సెట్విన్ అధికారి అమీనా, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా సంక్షేమ అధికారి శారద, డిఎస్ఓ తనుజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

వచ్చే నల 20న గాంధీభవన్లో జరిగే కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు హనుమాన్ల కాడి కృష్టారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సమావేశం ఉంటుందని, జిల్లాలోని సేవాదళ్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాద ఇంచార్జి సుంకర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నాయిని నరసింహారెడ్డి, గడ్డం ప్రవీణ్ రెడ్డి, రామవరం రవీందర్ రెడ్డి, కిష్టారెడ్డి, కుమారస్వామి, స్వామి చరణ్ గౌడ్, శ్రీనివాస్, రాజారాం, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ అభివృద్ధి పొన్నంతోనే సాధ్యం



నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ అభివృద్ధి పొన్నం ప్రభాకర్ తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు రాగి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 70 ఏళ్ల చరిత్రలో హుస్నాబాద్ నియోజకవర్గానికి మంత్రి అయిన దాఖలాలు లేవని అది పొన్నం ప్రభాకర్ తోనే సాధ్యమైందని అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా గెలిచి సంవత్స రం కూడా గడవకముందే హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిని 250 పడకల ఆస్పత్రిగా మార్చాలని, దానికి రూ.82 కోట్ల నిధులను మంజూరు చేయించారని అన్నారు. అంతేకాకుండా హుస్నాబాద్ నియోజకవర్గానికి తలమానికమైన గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437 కోట్లు కేటాయించారని, అలాగే కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ రోడ్డుకు రూ.77 కోట్లు, హుస్నాబాద్ సుందరీకరణకు రూ.21 కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలియ జేశారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ హయాంలో రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగబోతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మార్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పాఠశాలల్లో ముందస్తు దీపావళి వేడుకలు









నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో సెయింట్ జోసప్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ షాలిని పాఠశాలలోని చిన్నారులతో కలిసి కాకర్స్ కాల్చి పండుగ ఉత్సహాన్ని నింపారు. పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో దీపావళి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీపావళి చరిత్రను పిల్లలకు తెలియజేశామని అన్నారు. తెలుగు ప్రజల ముఖ్య పండుగలో దీపావళి కూడా ఒకటని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కలిసి ఆడి పాడి టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్, డీన్ కృష్ణవేణి, ఇన్చార్జిలు లాహరిక, వినీత, శ్రీశైలం పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల ది మాస్టర్ మైండ్ పాఠశాలలో మంగళవారం దీపావళి సంబురాలు ఘనంగాచేసుకున్నారు. విద్యార్థులకు పండుగ యొక్క ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రాఘవేంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల ఇంచార్జి నర్సింహులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భూంపల్లి యందు బుధవారం దీపావళి సంబరాలు చేసుకోవడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులందరికీ స్వీట్ తయారుచేసి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, శ్రీనివాస్, రాజేశ్వరి బాలకిషన్ ఇందిర, సౌమ్య మొదలైనవారు పాల్గొన్నారు.

కేసీఆర్ చరిత్రను చెరిపివేయడం అసంభవం



-గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పేరును తెలంగాణ చరిత్రలో సువర్ణఅక్షరాలతో ప్రజలు లిఖించారని, కెసిఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరం కాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. దశాబ్దాల ప్రజల ఆకాంక్షను నేరవేర్చి ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కేసీఆర్‌కి ప్రజలు పాలనావకాశం అందిస్తే దక్షతతో పది సంవత్సరాలు పాలన అందించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్రను వేసుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నిలదొక్కుకునే విధంగా బలమైన పునాదిని కేసీఆర్ఆర్ ఈ రాష్ట్రంలో వేశారని అన్నారు. ఆకలి చావులకు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని ఆకుపచ్చగా మార్చి భారత దేశానికి ధాన్యాగారంగా మార్చిన ఘనత కెసిఆర్ గారిదన్నారు. కరెంట్ కోతలతో అల్లాడిన ఈ రాష్ట్రాన్ని 24గంటలు కరెంట్ ఇచ్చే వెలుగుల ప్రదేశంగా మార్చింది కెసిఆర్ కాదా అని ప్రశ్నిం చారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు ఎంతమంది ప్రయత్నిం చినా కేసీఆర్ ఆనవాళ్ళను,పేరును, చరిత్రను చేరిపివేయా లేరని కేసీఆర్ఆత్మ తెలంగాణ అని కేసీఆర్ అంటే తెలంగా ణ ప్రజలకు ప్రాణామనే సత్యాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచు కోవాలని వాటిని ఎవ్వరు వేరు చేయలేరని అన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయండి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కోసం తీసుకున్న 5.25 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకున్నారని, ఆ భూమిని సాగు చేసుకుంటున్న భూనిర్వాసితులకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో భూ బాధితుడు కూచిగారి నర్సయ్య తహసీల్దార్ దివ్యకు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ నూతన మండలం ఏర్పడిన తరువాత ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, కేజీబీవీ పాఠశాల తదితర కార్యాలయాలు నిర్మించడానికి ప్రభుత్వ స్థలం లేనందున కొత్తపల్లి శివారులో సర్వే నంబర్ 265లో గల ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అట్టి సర్వే నంబర్‌లో కూచిగారి నర్సయ్య, బోడ నర్సయ్య ఇద్దరు రైతులు సాగు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూమిని కొత్తపల్లి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వం మూడేండ్ల నుంచి క్రితం మావద్ద నుంచి భూమి తీసుకొని కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణం చేపడుతుంది. అలాగే పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం సేకరించింది. అప్పుడు ఉన్న అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులు భూనిర్వాసితులమైన మాకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని అట్టి స్థలానికి సంబంధించిన పట్టా సర్టిఫికెట్ అందజేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

-దౌల్తాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర రావు

నవతెలంగాణ-రాయపోల్



ప్రభుత్వం చేపడుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని దౌల్తాబాద్ తహసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే పై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సామాజిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని ఆ సర్వేలో పాల్గొనే అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా వారికి కేటాయించిన కుటుంబాలను పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించాలన్నారు. ఒక్కొక్క అధికారికి 150 కుటుంబాల పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. సర్వే నివేదిక ఫారంలో ఉన్న 56 అంశాలను పూర్తిస్థాయిలో వాస్తవాలను సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే నిర్వహించడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ, పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించాలి

-శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి
-నవంబర్ 6న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే
- సర్వేపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచన

నవతెలంగాణ-బెజ్జంకి



నవంబర్ 6న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎన్యూమరేటర్లను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, వివరాల నమోదులో ఎన్యూమరేటర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసీల్దార్ సూచనలు చేశారు. సమగ్ర ఇంటింటి సర్వేపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తహసీల్దార్ తెలిపారు. ఎంపీడీఓ ప్రవీన్, ఎంపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు హాజరయ్యారు.

ఉపాధి సృష్టి దిశగా చర్యలు

- డిక్కీ ఎస్బీఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు విద్యుత్ వాహనాలు
- యువకులు స్వయం ఉపాధితో ఎదగాలి
- డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, డిక్కీ రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణ

నవతెలంగాణ-సంగారెడ్డి

దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తో కలిసి ఉపాధి సృష్టి దిశగా కీలకమైన చర్యలను చేపట్టింది. సోమవారం హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు 20 విద్యుత్ వాహనాలను డిక్కీ అందజేసింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్ పల్లికి చెందిన పండుగా భానుతేజ కు విద్యుత్ వాహనం అందజేసిన డిక్కీ ఎస్బిఐ ప్రతినిధులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్ రోహిత్ డీజీఎం ఏవో సైబరాబాద్. హాజరైనారు. డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, ఆమె బృందం, 20 మంది నిరుద్యోగ యువతకు 20 విద్యుత్ వాహనాలను అందజేసిన విషయం ప్రస్తావించి, ఇందులో 8 మంది మహిళలు ఉండటం మహిళా సాధికారతకు నిదర్శనమని చెప్పారు. సమావేశంలో దాసరి అరుణ, రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి నారాయణ మాట్లాడుతూ ఓహెచ్ఎమ్ కార్ కంపెనీతో ఐదేళ్ల ఒప్పందం ఉన్నట్లు తెలిపారు. మహిళా లబ్ధిదారులను ప్రాధాన్యతను కలిగిన క్రమంలో ఎంపిక చేసి, 100 వాహనాలను పంచాలని ప్రణాళికలు ఉన్నట్లు తెలిపారు. ప్రథమ దశలో 20 వాహనాలను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు విజయవంతంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డి.రమేష్ రెడ్డి ఓహెచ్ఎమ్ బిజినెస్ హెడ్ (ఓహెచ్ఎమ్ కంపెనీ ప్రతినిధి), ఎస్‌బిఐ ప్రతినిధులు కుమార్ రోహిత్ (డిజిఎం), వి. వెంకట నారాయణ (ఏజిఎం),వి. సోమశేఖర్ (ఏజిఎం సైబరాబాద్), ఎ. ప్రవీణ్ కుమార్ (సిఎం క్రెడిట్), ఎ. అజయ్ రామ్



ప్రకాష్ (సిఎం సాంక్షన్ ఆఫీసర్), కె. చంద్రశేఖర్ (నందగిరి హిల్స్ బ్రాంచ్ మేనేజర్), టి. వెంకట అభిషేక్ (డెస్క్ ఆఫీసర్ క్రెడిట్) (నందగిరి హిల్స్ బ్రాంచ్ నుండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు). డిక్కీ ప్రతినిధులు మాదారం సుదర్శన్,శేషగిరి హరిబాబు, పిట్ల బాలరాజు (రాష్ట్ర కాంట్రాక్టర్స్ హెడ్), అరుణ్ మీసాల (నెక్స్ జెన్ కన్వీనర్), నర్ర ఆర్తి, సంపూర్ణ, ఇంద్రకాంత్ (రాష్ట్ర కాంటాక్ట్ వెర్టికల్ ఇన్‌ఛార్జ్), రవి నాయక్,భాను తేజ, లబ్ధిదారులు ఉన్నారు

క్యూబా ప్రజలకు అండగా నిలబడుదాం

-ప్లకార్డులతో సంఘీభావ ప్రదర్శన
-క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాద నిరాంకుశ నిర్బంధాన్ని ఖండిదా

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట-భుంపల్లి మండలములో క్యూబా పై అమెరికా అనేక ఏండ్లుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థిక వాణిజ్యాన్ని దెబ్బతెస్తున్నదని సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఏళ్లం మట్లాడుతూ అమెరికా నిరంకుశ విధానాలతో క్యూబా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన నిర్బంధాన్ని, ఆక్షలను వెంటనే ఎత్తివెయ్యాలని డిమాండ్ చేశారు. 2024 అక్టోబర్ 28, 29 తేదీల్లో ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో " క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలను ఎత్తి వేయాలని ఐక్యరాజ్య సమితిలో తీర్మానం చెయ్యాలని డిమాండు చేశారు. సీఐటీయూగా దేశవ్యాప్తంగా సంఘీభావ ప్రదర్శనలు, నిరసనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింలు, బాబు పాల్గొన్నారు.



బీసీ గణన త్వరగా పూర్తి చేయాలి

-సీఎంను కోరిన గాడి పల్లి

నవతెలంగాణ-గజ్వేల్

బీసీ గణన త్వరగా పూర్తిచేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ కోరినట్లు తెలిపారు. బీసీ గణన పై సమావేశం ముగిసిన తర్వాత బుధవారం గాంధీభవన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. బీసీ గణనతో బీసీలకుతోపాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన సీఎం దృష్టికి తీసుకుపోయినట్టు చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం దీపావళి శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డికి చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



మాలల హక్కులను కాలరాస్తున్న వారిపై ఉద్యమం తప్పదు

-మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుడుముల సత్తయ్య చేపూరు యాదగిరి

నవతెలంగాణ-మిరుదొడ్డి

మాలల హక్కులను కాలరా స్తున్న వారిపై ఉద్య మం తప్పదని మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుడుము ల సత్తయ్య చేపూరు యాద గిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వ చేస్తున్న మండల వైఖరిని మానుకోవాలని మండిపడ్డారు. మాలలపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తల్లి ప్రేమను వీడినాడాలని మండిపడ్డారు. ఒకవైపు దళితులపై దాడులు జరుగుతూ ఉంటే ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీల పట్ల నిర్లక్ష్యంగా వవరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశం, ప్రవీణ్, రోశయ్య, నర్సింలు, సాయి కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మెరిడియన్ పాఠశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్


నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని మెరీడియన్ పాఠ శాలకు ఇంటర్నే షనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ) ఇచ్చారు. సిద్దిపేట జిల్లాలోనే ఉత్తమ విద్యను అందిస్తూ ఎందరో విద్యా ర్థులు ఐఐటీ, జేఈఈ, నీట్ లాంటి ఎన్నో సీట్లు సాధించినందుకు, అలాగే విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వాభివృద్ధికి కృషి చేసే ఏకైక పాఠశాలగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డికి, యాజమాన్యానికి సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డిలు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేశారు.

దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

-చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన రాష్ట్రం ప్రజా పాలనలో ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితల్లో ఇందిరమ్మ ఇళ్లతో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూన్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కులగనన సర్వేలో ఉపాధ్యాయులకు డ్యూటీలు వేయొద్దు



నవతెలంగాణ-వట్‌పల్లి

రాష్ట్రవ్యాప్తంగా కుల గనన సర్వే ప్రారంభం జరగనున్నందున.. అందులో ఉపాధ్యాయులకు డ్యూటీలు వేయొద్దని టీఎస్‌యూటీఎఫ్ వట్‌పల్లి మండల శాఖ జనరల్ సెక్రెటరీ ప్రభు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులను కులగణన సర్వేలో ఎన్యూమ రేటర్లుగా పంపొద్దన్నారు. విద్యా బోధన వెనుకబడితే విద్యార్థులు నష్టపోతారన్నారన్నారు.

పదిమంది పేకాట రాయుళ్లపై కేసు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గణేష్‌పూర్ గ్రామంలో గల ఓ బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడులు జరిపారు. వారిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5550 నగదును పట్టుకున్నట్టు హద్నూర్ ఎస్ఐ చల్ల రాజశేఖర్ చెప్పారు.అలాగే ఐదు మొబైల్ ఫోన్లు సీజ్ చేశామన్నారు. ఆ పదిమందిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

గిట్టనివారి చేసే అపోహలను రైతులు నమ్మొద్దు

- వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- దళారులు నమ్మి రైతులు మోసపోవద్దు
- పోతారెడ్డి పేటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం
- కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వంపై గిట్టనివారు వడ్ల కొనుగోలు పై చేసే అపోహలను రైతులు నమ్మొద్దని, రైతన్నలు దళారీ వ్యవస్థను నమ్మి తక్కువ ధరకు పండించిన ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. బుధవారం అక్బర్ పేట- భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లు కూడా జవాబుదారీతనాన్ని ఉండాలని కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గత పాలకులు రైతు వ్యతిరేక విధానాలను అవలంభించారని మండిపడ్డారు. ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ సన్న రకం వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ప్రకటించిదని గుర్తు చేశారు.10 ఏళ్ల పరిపాలించిన భారాస సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అంతే కాక గత పాలకులు రైతుబంధు పేరుతో కొండలకు, గుట్టలకు కోళ్లఫారాలకు పైసలు ఇచ్చి రైతులకు బేడీలు వేసిన చరిత్రను మూటగట్టుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జనవరిలో జరగాల్సిన మద్యం టెండర్లలో రూ. వెయ్యి కోట్లు, ఓఆర్ఆర్ టెండర్ల పేరుతో కోట్ల రూపాయలను కాజేశారన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచాక తెలంగాణకు దళిత ముఖ్య మంత్రి చేస్తానని, హైదరాబాద్‌ని ఇస్తాంబుల్ చేస్తానని, కరీంనగర్ లండన్ చేస్తామని చెప్పి ప్రజలని మోసం చేయడమే కాక ఉద్యోగాల కోసం వేసిన ఏ నోటిఫికేషనైనా హైకోర్టు మెట్లు ఎక్కందని ఉందని అని ప్రశ్నించారు. నేడు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశ కల్పించిన చరిత్ర తమ ప్రభుత్వనిదని, ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, ప్రభాకర్ చారి, బ్యాగరి నవీన్, బోయిని పర్శరాములు, మహిపాల్ యాదవ్, మాప్ల సిద్ధిరాములు, మ్యాదరి కిషోర్, ఎర్రోళ్ల బాలు, కాళిదాసు, బాలరాజు, రాజు, భాను పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ సదాశివపేట మండల కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-సదాశివపేట

టీ పీ టీ ఎ ఫ్ సదాశివపేట మండల కమిటీని బుధవారం ఏ క గ్రీ వ ం గా ఎన్నుకున్నారు. స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల సదాశివపేటలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల అధికారిగా టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్, పరిశీలకులుగా సోమశేఖర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. కాగా మండలాధ్యక్షులుగా శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, ఉపాధ్యక్షులుగా జయకృష్ణ, నసీర్, మహేంద్ర నాథ్, కార్యదర్శు లుగా శశికళ, శ్రీధర్ రెడ్డి, చరణ్ కుమార్, ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా భూమి, శ్రీనివాస్, కిష్టయ్య, ప్రవీణ్ కుమార్, గోపి నాయక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం సంజీవయ్య విశ్వనాథం, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

పాలన అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలం

-బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పాలన అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైనట్లు బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలతో పాటు విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చడం లేదన్నారు. అంతేగాకుండా పోలీస్ కుటుంబాలు కూడా రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. పోలీస్ కుటుంబాలు రోడ్డుపైకి రావడం చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కడుతున్న మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పై సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకుంటున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం, పింఛన్ పెంపకం లాంటి పథకాలను ప్రభుత్వం మర్చిపో యింది అన్నారు. రైతు రుణమాఫీ ఎంత మందికి జరిగిందో చెప్పాలన్నారు. గ్రూప్ వన్ విద్యార్థులు, ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్వాసితులు రోడ్ ఎక్కడ జరిగింద న్నారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులకు భర్తీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులకు ఇచ్చిన ఏ పోలీస్ విధానం అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అధికారం కోసం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రికల్ వెహికల్ వాడాలి



నవతెలంగాణ-చేర్యాల

పర్యావరణ పరిరక్షణ కోసం ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికల్ వాడాలని పీడీఎంఎస్ కంపెనీ సీనియర్ లీడర్ ఇంపాక్టినర్ లయన్ జోడి యాకన్న అన్నారు. చేర్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జోడు యాకన్న హాజరై మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ ఆరోగ్యవంతులుగా జీవించాలని, సంస్థలు నమ్ముకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ముందుకు సాగుతున్న ఎడిఎంఎస్ సంస్థ దేశంలోనే 1500 షో రూమ్‌లను ఏర్పాటు చేసి అగ్రస్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ వాహనాలకు బెస్ట్ సేఫస్ట్ వెహికల్, బెస్ట్ మ్యాను ఫ్యాక్చరింగ్ అవార్డు అందుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా 1.30 లక్షల వాహనాలను విక్రయించామని తెలిపారు. ఏడీఎంఎస్ సంస్థ గవర్నమెంట్ అప్రూవల్ సంస్థ అని తెలంగాణ రాష్ట్రంలో తూప్రాన్ లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ఉందన్నారు. ఏడీఎంఎస్ కంపెనీకి దేశంలో 10 చోట్ల మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్లాంట్ లు ఉన్నాయని, ఎలక్ట్రిక్ బైక్ ల రంగంలో దుసుకుపోతుందని, సంస్థకు 18 రకాల లైసెన్సులు ఉన్న ఏకైక కంపెనీ ఏడీఎ ంఎస్ ఒకటేనని తెలిపారు. ఈ సంస్థలో చేరి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంఎస్ సభ్యులు కాటు కమోజు అంజనీకుమార్, సుడిగేల హన ుమంత్, ఎం. వేణు కుమార్, కీసరి మల్లేశం, పెడతల ప్రభాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, వెంకట్, సతీష్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షత పాటిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు



నవతెలంగాణ-రాయపోల్

దేశంలో మనుషులందరూ సమానమేనని కుల, మత వివక్షత పాటించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అలాంటి సంఘటనలకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, ఆర్ఐ ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. దళితుల ందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ- ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల 30వ తేదీన ఒక్కో గ్రామం చొప్పున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడిలో, బడిలో సామాజిక అసమా నతలు లేని కుల వివక్ష ఎక్కడ చూపించరాదన్నారు. కులమత బేధాలు లేకుండా మనుషులందరూ సమాన మేనని తెలిపారు. ప్రజలకు హక్కులు, చట్టాల మీద పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నుంచి ఎస్సీ, ఎస్టీలకు వచ్చే నిధుల గురించి తెలియ జేస్తూ, వాటిని ఉపయోగించుకొని దళిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి, వివిధ కుల సంఘాల నాయకులు, రెవిన్యూ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని గుడికందులో ఉన్నత పాఠశాలకు పెద్ద మాసానిపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త పన్యాల ప్రవీణ్ రెడ్డి కంప్యూటర్లు కలర్ ప్రింటర్ బుధవారం ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత ప్రవీణ్ రెడ్డికి మెమెంటో శాలువాతో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ గోదావరి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి, హనుమారెడ్డి, నాగిరెడ్డి, ఉపాధ్యాయుల వల్ల మంచి స్థితిలో ఉన్నానని తను చదువుకున్న పాఠశాల కావప్పటికీ ఈ ముగ్గురి ఉపాధ్యాయుల వల్ల ఎంతో ప్రయోజకుడిని అయ్యానని అన్నారు. ఆ ఉపాధ్యాయులు గుడికందుల పాఠశాలలో పనిచేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోమగారి నాగిరెడ్డి, హనుమారెడ్డి, తొగుట మండల పీఆర్టీయూ అధ్యక్షులు పుల్లగూరల రామచంద్రారెడ్డి, వేణు మాధవ్, కనక రాములు, సీఆర్పీ వెంకటస్వామి ఉన్నారు.

సొంత ఖర్చులతో చెత్త కుండీల ఏర్పాటు

నవతెలంగాణ-కోహీర్



మండలంలోని 13వ వార్డులో చెత్తకుండీలు ఏర్పాటు మండల కేంద్రమైన కోహీర్ మేజర్ గ్రామపంచాయతీలోని 13వార్డులో బీదర్ బీస్ నుంచి బయటి వాడికి వెళ్లే రహదారిపై ముహమ్మద్ రహీముద్దీన్, ముహమ్మద్ సద్దాం సఫా ఫిట్‌నెస్ సెంటర్ ముహమ్మద్ నయీమ్ ముహమ్మద్ చాంద్ పెయింటర్ సొంత డబ్బులతో చెత్త కుండీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆ యువకులను గ్రామస్తులు అభినందించారు.

దీపావళికి పేకాట ఆడితే కేసులు తప్పవు..

నవతెలంగాణ-న్యాల్‌కల్



దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పేకాట ఆడితే కేసులు తప్పవని హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో పేకాట మట్కాను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచుతామన్నారు. మండల ప్రజలు, నాయకులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని కోరారు. గ్రామాల్లో యువకులు అసాంఘిక కార్యకలాపాలు చేపడితే తమ దృష్టికి తేవాలని.. వివరాలు ఇచ్చిన వారి సమాచారం గోప్యంగా ఉంచు తామన్నారు. దీపావళి పండుగకు టపాకాయలు అమ్మేవారు పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిబం ధనలు అతిక్రమిస్తే కేసులు చేయక తప్పదని హెచ్చరించారు .

బీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-జహీరాబాద్



విద్యుత్ ఛార్జీలు పెంచే నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఇచ్చిన విజ్ఞప్తితోనే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ బోర్డు ఉపసంహరించుకున్నదని.. ఇది బీఆర్ఎస్ విజయంగా భావిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు పిలుపుతో పార్టీ శ్రేణులు బుధవారం విజయోత్సవం నిర్వహించారు. స్థానికంగా గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచిపెట్టారు. కరెంటు చార్జీలు పెంచితే పేదల పైన భారం పడుతుందని భావించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డుకు విన్నవించారన్నారు. దాంతో విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని కమిటీ ఉపసంహరించుకున్నదన్నారు. ఇది బీఆర్ఎస్ విజయమేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.